


# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 348 | హైదరాబాద్ | గురువారం | 05-06-2025 | పేజీలు: 08




2

## జీహెచ్ఎంసీ బార్లకు దరఖాస్తుల వెల్లువ..

- మరో మూడు రోజులే గడువు
- జీహెచ్ఎంసీ పరిధిలో 24 బార్లకు ఇప్పటికీ 356 దరఖాస్తులు
- రూరల్ బార్ల కంటే జీహెచ్ఎంసీలో ఎక్కువ స్పందన
- ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తులకు చివరి గడువు

## రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ..

- అగ్ని ప్రమాద బాధితుల పట్ల అధికారి అమానవీయ ప్రవర్తన
- అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని అభ్యర్థిస్తూ లేఖ
- చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరిన ఎమ్మెల్యే రాజాసింగ్



2

## ప్రాణాలను కబళించే ఇథనాల్
# కంపెనీ మాకొద్దు

- రాజోలు మండలంలో 29 ఎకరాల్లో కంపెనీ ఏర్పాటుకు యోచన
- 14 గ్రామాల్లో 13 వేల ఎకరాల సాగుపై ప్రభావం
- సహజ వనరులు,తుంగభద్ర జలాలు కలుషితమయ్యే ప్రమాదం
- సమిష్టిగా వ్యతిరేకిస్తున్న రైతులు



2

## కేసీఆర్‌ను బద్నాం
# చేసేందుకే నోటీసులు..
## కేసీఆర్ చేసిన తప్పేంటి?

- కాళేశ్వరంపై నోటీసులు ఇచ్చారు?
- రాజకీయ దురుద్దేశంతో కుట్రలు చేస్తున్నారు
- పనులు చేసిన మేఘాను ఎందుకు పిలువరు?
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కయ్యాయి
- ఎస్ఎల్బీసీ కూలిపోతే ఎందుకు స్పందించరు?
- మహా ధర్నాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ జూన్ 04 (ప్రజాక్షేత్రం) :** రాజకీయ దురుద్దేశంతోనే మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు జారీ చేయించిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు జారీ చేశారని నిలదీశారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కేసీఆర్‌కు నోటీసులంటే యావత్

మిగతా 2వ పేజీలో



# పరిహారం ప్రకటన

- స్టేడియం సీటింగ్ కెపాసిటీ 35,000
- కానీ, 2 నుంచి 3 లక్షల మంది వచ్చారు
- తొక్కిసలాటను ఎవరూ ఊహించలేదు
- అంతమంది వస్తారని
- అసోసియేషన్ కూడా అనుకోలేదు
- ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తాం
- బాధిత కుటుంబాలకు
- రూ.10 లక్షల చొప్పున ఇస్తాం
- సీఎం సిద్ధరామయ్య ప్రకటన





3

## ఆర్సీబీ
# విజయోత్సవాల్లో విషాదం..

- ఆర్సీబీ విక్టరీ పరేడ్‌లో ఘోరం
- తొక్కిసలాటలో 11 మంది మృతి
- చిన్నస్వామి స్టేడియంలో ఘటన
- 50 మందికిపైగా గాయాలు
- ఒక్కసారిగా తోసుకురావడంతో ప్రమాదం
- భద్రతా లోపాలు బయటపడ్డాయన్న బీసీసీఐ
- దర్యాప్తు చేస్తామని ఐపీఎల్ చైర్మన్ స్పష్టం



3

# రేషన్ పరేషాన్!

- సమస్యల మధ్య సన్న బియ్యం
- మూడు నెలల బియ్యం ఒకేసారి
- రేషన్ షాపుల్లో పనిచేయని సర్వర్లు
- ఎండలో గంటల తరబడి జనాల క్యూ



2

## తెలంగాణ పరువు తీశారు!..




2

- కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ మహిళా నేతల ఆగ్రహం
- అందాల పోటీలతో అంతర్జాతీయ అప్రతిష్ట
- పోటీదారులను కనీసం మనుషుల్లా చూడలే
- వారిని అంగట్లో బొమ్మల్లా ట్రీట్ చేశారు
- అన్నదాతల్ని విస్మరించి.. అందాల పోటీలా?
- సీఎం సోదరుడితో మెమోంటోలు ఇప్పిస్తరా?
- ఎంపీ చామల కిరణ్‌కు మతి భ్రమించింది



## సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ..

- అగ్నిప్రమాద బాధితుల పట్ల అధికారి అమానవీయ ప్రవర్తన
- అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని అభ్యర్థిస్తూ లేఖ
- చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరిన ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్ జూన్ 04(ప్రజాక్షేత్రం):**

గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద బాధితుల పట్ల విద్యుత్ శాఖ అధికారి అమానవీయ ప్రవర్తనపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని అభ్యర్థిస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. లేఖలో ఇలా రాసుకొచ్చారు. చార్మినార్‌లోని గుల్జార్ హౌస్‌లో జరిగిన వినాశకరమైన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన మన నగరాన్ని కలచివేసింది. మృతుల కుటుంబానికి ఊహించలేని దుఃఖాన్ని కలిగించింది. బాధితులకు పరిపాలన సాధ్యమైనంత మద్దతు అందించాల్సిన సమయంలో విద్యుత్ శాఖకు చెందిన ఓ అధికారి వారిపట్ల అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించాడు.

ఆ అధికారి ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబం నుంచి ₹2.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశాడు. అంతే కాకుండా.. ఇంట్లోని ఓ మహిళా సభ్యురాలి పట్ల అభ్యంతరకరమైన భాషను కూడా ఉపయోగించారు. ఆ అధికారి ఆమె ఫోన్‌ను లాక్కొని బెదిరింపులకు దిగాడు. ఇప్పటికే బాధలో ఉన్న కుటుంబాన్ని మరింత ఇబ్బంది పెట్టడం దారుణం.. ఇటువంటి ప్రవర్తన ఆమోదయోగ్యం కాదు. ఇది ప్రజా సేవా నైతికతను ఉల్లంఘించడం. ఇలాంటి ఘటనలు ప్రభుత్వ యంత్రాంగానికి చెడ్డ పేరు తెస్తాయి. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఈ నేపథ్యంలో పూర్తి దర్యాప్తు జరిగే వరకు సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయండి..సంఘటనపై ఉన్నత స్థాయి విచారణను ప్రారంభించండి. అధికారిపై చట్టపరమైన, క్రమశిక్షణా చర్యలు తీసుకునేలా చూసుకోండి. బాధిత కుటుంబానికి అవసరమైన రక్షణ, మద్దతు అందించాలని రాజాసింగ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## జీహెచ్ఎంసీ బార్లకు దరఖాస్తుల వెల్లువ..

- మరో మూడు రోజులే గడువు
- జీహెచ్ఎంసీ పరిధిలో 24 బార్లకు ఇప్పటికీ 356 దరఖాస్తులు
- రూరల్ బార్ల కంటే జీహెచ్ఎంసీలో ఎక్కువ స్పందన
- ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తులకు చివరి గడువు

**హైదరాబాద్ జూన్ 04(ప్రజాక్షేత్రం):**

జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు మిగిలిన మూడు రోజుల వ్యవధిలో భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పీ. దశరథ్ తెలిపారు. నాంపల్లి కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఇటీవల రూరల్ ప్రాంతాల్లో బార్లకు అనూహ్యంగా అధిక దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. మొత్తంగా జీహెచ్ఎంసీతో కలిపి 28 బార్లకు పునరుద్ధరణ కోసం దరఖాస్తులను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు 356 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. రూరల్ బార్ల కంటే ఎక్కువగా జీహెచ్ఎంసీలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

దరఖాస్తుల గడువు ఈ నెల 6వ తేదీ వరకూ ఉంటుందని స్పష్టం చేశారు. గత నెలలో రూరల్ పరిధిలో జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా 25 బార్లకు 1346 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తుల ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ.13.46 కోట్ల ఆదాయం లభించిందని చెప్పారు. మిగిలిన మూడు రోజుల్లో 3,000 నుండి 5,000 దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లతో పాటు, సరూర్‌నగర్, జాల్‌పల్లి, మహబూబ్‌నగర్, నిజామాబాద్, బోధన్‌లో ఒక్కొక్క బార్‌కు కూడా దరఖాస్తులను ఆహ్వానించినట్లు తెలిపారు.





## రేషన్ పరేషాన్!

- సమస్యల మధ్య సన్న బియ్యం
- మూడు నెలల బియ్యం ఒకేసారి
- రేషన్ షాపుల్లో పనిచేయని సర్వర్లు
- ఎండలో గంటల తరబడి జనాల క్యూ

**హైదరాబాద్ జూన్ 04(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో లోపాల కారణంగా ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదు. మేడ్చల్ మండలం పరిధిలోని గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వడం వల్ల ఒక వ్యక్తికి దాదాపు అరగంట పైనే సమయం పడుతున్నది.

బియ్యం కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడలేక జనాలు తమ చెప్పులు, సంచులు పెట్టి ఎండలో రోజంతా పడిగాపులు కాస్తున్నారు. దీనికి తోడు బయోమెట్రిక్ మిషన్లలో సాంకేతిక సమస్యలు తలెత్తి సర్వర్లు సరిగ్గా పని చేయకపోవడం వల్ల బియ్యం పంపిణీ మరింత జాప్యం జరుగుతున్నదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదేంటని రేషన్ డీలర్లను ప్రశ్నిస్తే దురుసుగా వారు ప్రవర్తిస్తున్నారని ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే టెంట్, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, సాంకేతిక ఇబ్బందులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజా ప్రభుత్వంలో ఇవేం తిప్పలు**

ప్రతి నెలా రేషన్ బియ్యం తీసుకోవడం కోసం గుండ్ల పోచంపల్లిలో నివసిస్తున్న దినసరి కూలీలు, చిరు ఉద్యోగులు తమ పనులు పోగొట్టుకోవాల్సి వస్తుంది. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మాత్రం విఫలమైంది. ఇకనైనా రెవెన్యూ అధికారులు సాంకేతిక సమస్యలను పరిష్కరించి బియ్యం పంపిణీలో ఇబ్బందులను తీర్చాలి.

# ప్రాణాలను కబళించే ఇథనాల్ కంపెనీ మాకొద్దు

- రాజోలు మండలంలో 29 ఎకరాల్లో కంపెనీ ఏర్పాటుకు యోచన
- 14 గ్రామాల్లో 13 వేల ఎకరాల సాగుపై ప్రభావం
- సహజ వనరులు,తుంగభద్ర జలాలు కలుషితమయ్యే ప్రమాదం
- సమిష్టిగా వ్యతిరేకిస్తున్న రైతులు

**హైదరాబాద్ జూన్ 04(ప్రజాక్షేత్రం):**

నిర్మాణానికి ప్రయత్నించడంతో కంటైనర్ కు నిప్పు పెట్టి రెండు వాహనాలను ధ్వంసం చేసిన రైతులు నారాయణ పేట జిల్లా నర్వ మండలం చింతనూర్ గ్రామంలో ఇంథనాల్ ఫ్యాక్టరీ వద్దు అంటూ గ్రామ మొత్తం ఏకమై కర్రలు ఇతర సామాగ్రితో గ్రామంలోకి వచ్చిన కలెక్టర్, ఆర్డీవో, పోలీసులపైకి మాకి ఫ్యాక్టరీ వద్దు అంటూ తిరగబడిన సంఘటనలు మరువక ముందే, జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో మహిళలు, రైతులు పొలాల వెంట మాకొద్దు అంటూ నినాదాలు చేస్తూ నిర్మాణం చేపట్టే ప్రదేశానికి వెళ్తున్న దృశ్యాలు మనం చూడొచ్చు, గతం నుండి ఇక్కడ ఇథనాల్ ఫ్యాక్టరీ మాకొద్దు అంటూ నిరసనలు,ధర్నాలు చేపట్టడం కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేయడం జరిగింది.ఒక వైపు రైతులకు మేలు చేస్తామని చెబుతూనే లోలోపల నిర్మాణ ప్రయత్నాలకు పాల్పడటం విస్మయానికి లోను చేస్తోంది. రియల్ ఎస్టేట్, వాణిజ్య వ్యాపారాల కోసం భారీ మొత్తంలో పొలాలు కొనుగోలు చేయడంతో రాను రాను వ్యవసాయ ఆధారిత పంటలు పొలాలు సాగుబడి తగ్గిపోయి, తినడానికి భారీ మొత్తంలో డబ్బు వెచ్చించి ధాన్యం కొనుగోలు చేయాల్సిన దుస్థితి దాపురిస్తుంది. .రైతులకు మద్దతు తెలుపుతూ ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘం నాయకులు సైతం భూముల పరిరక్షణకు కృషి చేస్తున్నారు.

**తుంగభద్ర నది చెంతనే సారవంతమైన పొలాలలో**

పచ్చని పల్లెల్లో ప్రమాదకర ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణంపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సారవంతమైన పొలాలు, పక్కనే తుంగభద్ర నదీతీరాన ప్రశాంతమైన వాతావరణంలో 14 గ్రామాల ప్రజలు వ్యవసాయం చేసుకుంటూ అహ్లాదకరమైన వాతావరణంలో జీవనం సాగిస్తున్నారు. అయితే జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకాలోని రాజోలి మండలం పెద్ద ధన్వాడలో ఫ్యాక్టరీ నిర్మాణంతో ఆ సమీప గ్రామాల ప్రజలు, రైతులకు ఇథనాల్ కంపెనీ నిర్వహణ వల్ల వచ్చే కలుషిత నీటితో పచ్చని పొలాలు, పల్లెలు, నదిని కలుషితం చేసే ఫ్యాక్టరీ మాకొద్దంటూ ఆందోళనకు సిద్ధమయ్యారు. ఇథనాల్ ఫ్యాక్టరీ పేరు వినగానే రైతులు ఉలిక్కి పడుతున్నారు. గాలి, నీరు, తినే పంటలను కలుషితం చేసే ఫ్యాక్టరీ మాకొద్దంటూ రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల అనేక దుష్ప్రభావాలు ఉన్నాయి. ఇవి ప్రధానంగా పర్యావరణం, ప్రజారోగ్యం మరియు వ్యవసాయం మీద ప్రభావం చూపిస్తాయి. ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల కాలుష్యం పెరిగి, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. అంతేకాకుండా భూగర్భ జలాలు కలుషితమై, వ్యవసాయం కూడా దెబ్బతింటుందనీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు...

**ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల కలిగే దుష్ప్రభావాలు**


ఇథనాల్ ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే రసాయనాలు, పొగ మరియు ఇతర కాలుష్యాలు గాలి, నీరు మరియు నేలను కలుషితం చేస్తాయి. కాలుష్యం వల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి.భూగర్భ జలాలు కలుషితం కావడం వల్ల వ్యవసాయం దెబ్బతింటుంది మరియు పంటలు నాశనం అవ్వడమే కాక సారవంతమైన పొలాలు దెబ్బతినే అవకాశం ఉందని స్థానిక రైతులు వాపోతున్నారు.కలుషితమైన నీరు,గాలి పశువుల ఆరోగ్యం మీద కూడా ప్రతికూల ప్రభావం చూపిస్తాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాల వల్ల పర్యావరణ కాలుష్యం దెబ్బతిని మానవుడి మనుగడకే ప్రమాదమని భవిష్యత్తును తలుచుకొని రైతులు ముకుమ్మడిగా ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట సమితి ఏర్పాటు చేసుకొని ఆందోళనలు, నిరహార దీక్షలు చేపట్టారు.

**రైతుల అభిప్రాయం తీసుకోకుండానే**

జోగుళాంబ గద్వాల జిల్లాలో గాయత్రీ రెన్యూవబుల్ ఫ్యూయల్స్ ఇథనాల్ పేరుతో 30 ఎకరాలలో రూ.189 కోట్లతో ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, ప్రజా అభిప్రాయాలు సేకరించకుండా.. కంపెనీ ఏర్పాటు కు సన్నాహాలు చేస్తుండడం అందుకు సంబంధించిన రోడ్డు, పోల్స్ పాతడం,విద్యుత్ పనులు చేయగా ప్రభావిత 14 గ్రామాల ప్రజలు అడ్డగించి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నిత్యం ఆందోళనలు చేయడంతో పాటు కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. ఇంత జరుగుతున్నా స్థానికులకు తె లియకుండా కంపెనీ నిర్మాణం కోసం అడపదడపా పనులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. తుంగభద్ర నది నుంచి కంపెనీకి నీటి కేటాయింపులు కూడా చోటు చేసుకోవడం పట్ల రైతులు విస్మయం వ్యక్తం చేశారు.

**ఇటీవల ఆర్డీవో సమక్షంలో**

కంపెనీ ఏర్పాటుపై అభిప్రాయ సేకరణకు రాజోళి తహసీల్దార్ రామ్మోహన్ రైతులకు సమాచారం ఇచ్చి కంపెనీ అనుమతులపై జిల్లా కేంద్రంలో ఆర్డీవో తో సమావేశం కావాలని తెలపడంతో 14 గ్రామాలకు చెందిన ప్రజలు ఆర్డీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అయితే ఫ్యాక్టరీ యాజమాన్యంతో ప్రజలకు దాదాపు మూడు గంటల పాటు అవగాహన కల్పించే ప్రయత్నం చేసినా వారు మాత్రం కంపెనీ వద్దంటే వద్దని తిరస్కరించారు. కంపెనీ ఏర్పాటు వల్ల ఎలాంటి కాలుష్యం ఉండదని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అగ్రిమెంట్ కూడా చేయిస్తామని రైతులకు నచ్చజెప్పేందుకు అధికారులు ప్రయత్నించినా రైతులు అందుకు అంగీకరించలేదు. ప్రజల ప్రాణాలను, పంట భూములను నాశనం చేసుకునే పరిస్థితి లేదని, కంపెనీ కోసం అని చెప్పకుండా.. మోసం చేసి కొన్న భూములను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలు తాగునీరు, సాగునీరు లేక ఇబ్బందులు పడుతుంటే ఫ్యాక్టరీలకు నీరు ఎలా అందిస్తారని అధికారులను నిలదీశారు.




**సంయమనం పాటించిన పోలీసులు**

సాగు భూమి విషయంలో రైతులు కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నిర్మాణ స్థలానికి చేరుకొని సామాగ్రిని ధ్వంసం చేయగా పోలీసులు వారిని వారించే ప్రయత్నం చేశారు . ఎక్కడ దుందుడుకు చర్యలకు పూనుకోలేదు. ఇదే విషయమై డి.ఎస్.పి మోగిలయ్య మాట్లాడుతూ గాయత్రి విత్తనాలు ఫ్యాక్టరీ నిర్మాణానికి కంపెనీ అన్నిరకాల అనుమతులు తీసుకున్నారని గ్రామాల రైతుల పెద్ద ఎత్తున నిర్మాణస్సలుకు చేరుకొని ఆందోళన చేశారని,, పోలీసులు సంయమనం పాటించారన్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టడంతో ఈ పరిస్థితి దాపురించిందన్నారు. మున్ముందు సమస్య మరో మారు పునరావృతం కాకుండా పోలీస్ ఫికెటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.

**మళ్లీ పనులు చేపట్టేందుకు కంపెనీ యత్నం**

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో విషపూరిత ఇత్తనాలు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని చేపట్టొద్దని గత రెండేళ్లుగా నిరసన తెలుపుతున్నారు. రైతుల వ్యతిరేకతను గమనించిన ఇథనాల్ కంపెనీ యాజమాన్యం కొన్నాళ్లు సైలెంట్ గా ఉండి తాజాగా కంపెనీ నిర్మాణ స్థలంలోకి జెసిబిలు మెటీరియల్ తరలించడంతో పసిగట్టిన రైతులు మంగళవారం పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. పోలీసులు యాజమాన్యంతో మాట్లాడి పనులు రైతుల డిమాండ్ మేరకు పనులు చేపట్టవద్దని సూచించగా అందుకు అంగీకరించారు . రాత్రికి రాత్రే తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయగా రెండు జెసిబి లు పనిచేసేందుకు సిబ్బంది రావడంతో ఆగ్రహించిన రైతులు మరో మారు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టాలని నిర్ణయించారు. ఈ క్రమంలో అఖిలపక్షం నాయకులు సైతం ధర్నాలో పాల్గొనేందుకు సిద్ధమవగా నాగర్ దొడ్డి వెంకటరాములు, కురువ పల్లయ్యను ముందస్తు అరెస్టు చేశారు. ఫ్యాక్టరీ నిర్మాణ స్థలికి రైతులు రాకుండా పోలీసులు పెద్ద ఎత్తున మోహరించడంతో రైతులకు పోలీసులకు తోపులాట జరిగింది. కంపెనీ సిబ్బంది ఇద్దరు రైతులపై దాడి చేయడంతో ఆగ్రహించిన ప్రభావిత 12 గ్రామాల రైతులు పెద్ద ఎత్తున నిర్మాణ స్థలికి చేరుకోగా అక్కడ ఏర్పాటు చేసిన కంటైనర్ ను తగలపెట్టగా సామాగ్రిని, రెండు కార్ల అద్దాలను ధ్వంసం చేశారు. దీంతో రైతులను చెదరగొట్టేందుకు పోలీసులు అధిక సంఖ్యలో వచ్చారు. ఇథనాల్ ఫ్యాక్టరీ కోసమని భూములు సేకరిస్తున్నామని చెప్పకుండా తమను మోసం చేశారని, కేవలం సాగు పేరుతో 27 ఎకరాలు సేకరించారని, కాలుష్య ఫ్యాక్టరీని ఇక్కడ నిర్మాణం చేపడితే ఇక్కడి భూములు దెబ్బ తినడంతో పాటు అనేక పచ్చని పొలాలు వీలుగా మారి వాతావరణ కాలుష్యం వల్ల రాజోలి మండలంలో నివసించే ప్రజలు తీవ్ర శ్వాస కోస, చర్మ సంబంధించిన వ్యాధులతో బాధపడే పరిస్థితి దాపురిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్లుగా నిర్మాణానికి ప్రయత్నం చేస్తుండగా రైతులు ఇతనాలు ఫ్యాక్టరీ వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేసుకొని అనేక రూపాలలో రిలే నిరాహార దీక్షలు, రాస్తారోకో కార్యక్రమాలను చేపట్టారు. సమస్య తీవ్రతను గమనించిన స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ రైతులకు సంఘీభావం తెలిపారు. కంపెనీ నిర్మాణం చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను సైతం కలిసి వినతి పత్రం సమర్పించారు. తమ జీవితాలను పన్నంగా పెట్టైనా కంపెనీ నిర్మాణాన్ని ఆపేందుకు సిద్ధంగా ఉన్నామని రైతులు పేర్కొంటున్నారు.

## కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే నోటీసులు..

**మొదటిపేజీ తరువాయి**




తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని స్పష్టం చేశారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా? అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ కాదు, అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ అని విమర్శించారు. కమిషన్‌పై మాకు నమ్మకం ఉన్నది. కానీ, కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం లేదని స్పష్టం చేశారు. ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందని, 40 టీఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరం అని స్పష్టం చేశారు. పరిశ్రమలకు 16 టీఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు అన్నారు. కేసీఆర్‌ది గట్టి గుండే కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును నిర్మించాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని నిర్మించిన ప్రాజెక్టు కాళేశ్వరం అని పేర్కొన్నారు.

**ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర**

40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేశారని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ పాలనలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90శాతం పనులను మెఘా కృష్ణా రెడ్డి కంపెనీకి ఇచ్చారని గుర్తు చేశారు. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మత్తులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌజ్ పనులు చేసిన మేఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తున్నదని ధ్వజమెత్తారు. 90శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదని నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని ప్రశ్నించారు. గోదావరి పెన్నా అనుసంధానం పేరిట నీళ్లు తరలింపును తక్షణమే అడ్డుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జలదోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదని, 8మంది ఎంపీలు, 8మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదని మండిపడ్డారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల తీసుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా తీసుకోవాలని తెలిపారు. గోదావరి నీటిలో వెయ్యి టీఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని పునరుద్ఘాటించారు.

**రేవంత్.. మొఖం అద్దంలో చూసుకో**


కాంగ్రెస్ చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు పైపులు పలిగిపోయాయని, ఎస్ఎల్బీసీ పనులు మొదలుపెడితే ప్రపంచం ముందు పరువు పోయేలా టన్నెల్ కూలిపోయిందని కవిత అన్నారు. కేసీఆర్‌ను విమర్శించే ముందు రేవంత్ రెడ్డి ఒకసారి తన ముఖంను అద్దంలో చూసుకోవాలన్నారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ కూలిపోతే ఎన్డీఎస్ఏ ఏం చేస్తున్నదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని స్పష్టమైందన్నారు. కాళేశ్వరం లేకపోతే 35 శాతం తెలంగాణ భూభాగం ఎడారిగా మారే ప్రమాదం ఉందని కాబట్టి తక్షణమే మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేపట్టి పొలాలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ పరువు తీశారు!..

- కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ మహిళా నేతల ఆగ్రహం
- అందాల పోటీలతో అంతర్జాతీయ అప్రతిష్ట
- పోటీదారులను కనీసం మనుషుల్లా చూడలే
- వారిని అంగట్లో బొమ్మల్లా ట్రీట్ చేశారు
- అన్నదాతల్ని విస్మరించి.. అందాల పోటీలా?
- సీఎం సోదరుడితో మెమోంటోలు ఇప్పిస్తరా?
- ఎంపీ చామల కిరణ్‌కు మతి భ్రమించింది

**హైదరాబాద్ జూన్ 04(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో నిర్వహించిన అందాల పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన పోటీదారులను మనుషుల్లాగా చూడలేదని, వారిని అంగట్లో బొమ్మల్లా చూశారని బీఆర్ఎస్ మహిళా నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ మహిళానేతలు తుల ఉమ, రమాదేవి, సుశీలారెడ్డి, సుమిత్రా ఆనంద్, అన్నపూర్ణ మంగళవారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు. జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి, మంత్రులు రైతుల సమస్యలను విస్మరించి, అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా, కనీసం వారిని ఓదార్చకుండా, అందాల పోటీల్లో మాత్రం ఏకంగా ఏడు సార్లు పాల్గొన్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నదంటూనే.. అందాల పోటీల కోసం రూ.200 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుతోనే మిస్ ఇంగ్లండ్ మ్యాగీ అందాల పోటీల నుంచి మధ్యలోనే వెళ్లిపోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ పరువు తీసిందని విమర్శించారు. మ్యాగీ ఆరోపణల వెనక బీఆర్ఎస్ ఉన్నదంటూ కాంగ్రెస్ నాయకుడు చామల కిరణ్‌రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదమన్నారు. అందాల పోటీదారులను తమ రియల్‌ఎస్టేట్ కార్యాలయాలకు తీసుకెళ్లి, గంటలకొద్దీ నిలబెట్టారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, తన కుటుంబసభ్యులు సహా అందాల పోటీదారులకు ఏర్పాటుచేసిన డిన్నర్‌లో పాల్గొన్నారని, తన సోదరుడు తిరుపతిరెడ్డితో పోటీదారులకు మెమోంటోలు ఎలా ఇప్పించారని ప్రశ్నించారు. ఈ పోటీలకు, ఆయనకు ఉన్న సంబంధం ఏమిటని నిలదీశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ పేర్లు తీయకుండా కాంగ్రెస్ సీఎం, మంత్రులకు నిద్ర పట్టడంలేదని దుయ్యబట్టారు. అందాల పోటీలతో రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారని బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి ప్రశ్నించారు.



# ఆర్సీబీ విజయోత్సవాల్లో విషాదం..

- ఆర్సీబీ విక్టరీ పరేడ్‌లో ఘోరం
- తొక్కిసలాటలో 11 మంది మృతి
- చిన్నస్వామి స్టేడియంలో ఘటన
- 50 మందికిపైగా గాయాలు
- ఒక్కసారిగా తోసుకురావడంతో ప్రమాదం
- భద్రతా లోపాలు బయటపడ్డాయన్న బీసీసీఐ
- దర్యాప్తు చేస్తామని ఐపీఎల్ చైర్మన్ స్పష్టం

**బెంగళూరు, జూన్ 04(ప్రజాక్షేత్రం):**

ఐపీఎల్ చరిత్రలో 18 ఏళ్ల తర్వాత టైటిల్ నెగ్గడంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానుల ఆనందానికి అవధులే లేవు. ప్రపంచవ్యాప్తంగా ఆ జట్టు అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. జోరుగా, హుషారుగా సంబురాల్లో మునిగి తేలుతున్నారు. ఈ ఆనందోత్సాహాల నడుమ బెంగళూరు నగరంలో ఆర్సీబీ ప్లేయర్లు బుధవారం విక్టరీ పరేడ్‌లో పాల్గొన్న సందర్భంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చినస్వామి స్టేడియానికి సమీపంలో భారీ తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో ఏకంగా 11 మంది అభిమానులు చనిపోయారు. 50 మందికి పైగా అభిమానులు తీవ్రంగా గాయపడ్డారు. 10 మంది వరకు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.

**ఒక్కసారిగా ముందుకు రావడంతో..**

ఆర్సీబీ అభిమానులు సంబురాలు చేసుకుంటున్న సమయంలో ఈ అపశృతి చోటుచేసుకోవడం కలచివేస్తోంది. చిన్నస్వామి స్టేడియానికి అభిమానులు పెద్ద సంఖ్యలో పోటెత్తడంతో ఈ ఘోరం చోటుచేసుకుంది. స్టేడియంలోకి ఒక్కసారిగా ఫ్యాన్స్ దూసుకురావడంతో ఈ పరిస్థితి ఉత్పన్నమైనట్టు తెలుస్తోంది. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ఫ్యాన్స్‌పై పోలీసులు లాఠీఛార్జ్ కూడా చేయాల్సి వచ్చింది. గాయపడిన అభిమానులను పోలీసులు హుటాహుటిన హాస్పిటల్స్‌కు తరలిస్తున్న దృశ్యాలు ఘటనా స్థలంలో కనిపించాయి.

**డిప్యూటీ సీఎం క్షమాపణలు**

ఆర్సీబీ అభిమానులతో బెంగళూరు నగర వీధులు, చినస్వామి స్టేడియం పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోవడంపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. అభిమానుల రద్దీ నియంత్రించలేని స్థాయిలో ఉందని విచారం వ్యక్తం చేశారు. విపరీతమైన రద్దీ పరిస్థితులకు తాను నగర ప్రజలకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. 5,000 మందికిపైగా పోలీసులు, అధికారులను విధుల్లో మోహరించామని తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో తరలి వచ్చారని, వారిపై తమ ప్రభుత్వం లాఠీని ప్రయోగించబోదని వ్యాఖ్యానించారు. ఆర్సీబీ విజయం పట్ల గర్వంగా ఉందని వ్యాఖ్యానించారు.

**గోడలు దూకి స్టేడియంలోకి..**

ఐపీఎల్ 2025 ట్రోఫీ గెలిచిన ఆర్సీబీ జట్టుకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. అభిమానుల కోసం స్టేడియం వరకు విక్టరీ పరేడ్ చేపట్టాలని ఆర్సీబీ టీమ్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అభిమానులు భారీగా పోటెత్తారు. చాలామంది గోడలు దూకి స్టేడియంలోకి ప్రవేశించే ప్రయత్నం చేశారు. స్టేడియం వెలుపల ఉండే గోడలు, ఇనుప కంచెలు ఎక్కి స్టేడియంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. అలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలంటూ పోలీసులు విన్నవించినా పెడచెవిన పెట్టారు. స్టేడియం పరిసరాలను వీడి వెళ్లాలని కోరినా పట్టించుకోకపోవడంతో రద్దీ మరింత పెరిగిపోగా ఈ తీవ్ర విషాదానికి దారితీసింది. ఘటన నేపథ్యంలో పరేడ్ సమయాన్ని, సన్మాన కార్యక్రమ సమయాన్ని కుదించారు.



# పరిహారం ప్రకటన

- స్టేడియం సీటింగ్ కెపాసిటీ 35,000
- కానీ, 2 నుంచి 3 లక్షల మంది వచ్చారు
- తొక్కిసలాటను ఎవరూ ఊహించలేదు
- అంతమంది వస్తారని అసోసియేషన్ కూడా అనుకోలేదు
- ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తాం
- బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఇస్తాం
- సీఎం సిద్ధరామయ్య ప్రకటన

**బెంగళూరు, జూన్ 04(ప్రజాక్షేత్రం):**

బెంగళూరు, స్వేచ్ఛ: తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఇది ఊహించని విషాదమని వ్యాఖ్యానించారు. ఆర్సీబీ ప్లేయర్లకు సన్మాన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించలేదని, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ చేపట్టిందని స్పష్టం చేశారు. "చిన్నస్వామి స్టేడియం సీటింగ్ కెపాసిటీ 35,000. కానీ, సుమారుగా 2 నుంచి 3 లక్షల మంది అభిమానులు స్టేడియానికి పోటెత్తారు. విధాన సౌధ ముందు దాదాపుగా లక్షమంది అభిమానులు గుడిగూడారు, కానీ, అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగలేదు. స్టేడియం వెలుపల విషాద ఘటన జరుగుతుందని ఎవరూ ఊహించలేదు. ఇంతమంది అభిమానులు వస్తారని కనీసం క్రికెట్ అసోసియేషన్ కూడా ఊహించలేకపోయింది" అని సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు. భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో విక్టరీ పరేడ్‌కు అనుమతులు ఇవ్వకుండా తిరస్కరించామని వివరించారు. విక్టరీ పరేడ్ చేపట్టేందుకు జట్టుకు అనుమతి ఇవ్వలేదని, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఈ చర్యలు తీసుకున్నామన్నారు.

**కుంభమేళాలో కూడా జరిగిందిగా..**

దేశంలో చాలా చోట్ల తొక్కిసలాట ఘటనలు జరిగాయని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు. కుంభమేళాలో కూడా జరిగిందని, అలాగని చిన్నస్వామి వెలుపల జరిగిన విషాద ఘటనను తానేమీ సమర్థించుకోవడం లేదని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేసియా అందించనున్నట్టు ప్రకటించారు. గాయపడినవారికి ఉచిత చికిత్స అందించనున్నట్టు భరోసా ఇచ్చారు. తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నదని చెప్పారు. క్షతగాత్రులను బోర్వింగ్, వైదేహీ హాస్పిటల్స్‌కు వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ధైర్యం చెప్పారు. వైద్యులతో తాను మాట్లాడానని, క్షతగాత్రులు ఎవరికీ ప్రాణాపాయం లేదని చెప్పారని సిద్ధరామయ్య వెల్లడించారు. డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టాలంటూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని మీడియా సమావేశంలో తెలిపారు.

**ఆర్సీబీ రియాక్షన్ ఇదే**

తొక్కిసలాట ఘటనపై ఆర్సీబీ స్పందించింది. ఐపీఎల్ ట్రోఫీ కోసం అభిమానులు ఏకంగా 18 సంవత్సరాలు ఎదురుచూశారని, కానీ, దురదృష్టకర పరిస్థితికి గురైన ఫ్యాన్స్ పట్ల అందరూ సానుభూతి తెలపాలంటూ విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు తొక్కిసలాట ఘటన తర్వాత ఆర్సీబీ ప్రతినిధి ఒక ప్రకటన విడుదల చేశారు.

**మెరుగ్గా ప్లాన్ చేయాల్సింది: బీసీసీఐ కార్యదర్శి**

తొక్కిసలాటపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఐపీఎల్ విజేతగా నిలిచిన ఆర్సీబీ విజయోత్సవ వేడుకల కోసం నిర్వాహకులు మెరుగ్గా ప్లాన్స్ చేయాల్సిందని వ్యాఖ్యానించారు. భద్రతా లోపాలు బయటపడ్డాయన్నారు. తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. "ఇది చాలా దురదృష్టకరం. జనాదరణకు ఉండే ప్రతికూల కోణం ఇది. వారికి ఇష్టమైన క్రికెటర్ల పట్ల అభిమానులు అభిమానంతో ఉంటారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వాహకులు మెరుగ్గా ప్లాన్ చేయాల్సింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని సైకియా చెప్పారు.



## బీసీసీఐకి సంబంధం లేదు: ఐపీఎల్ చైర్మన్

తొక్కిసలాట ఘటనపై ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ విచారం వ్యక్తం చేశారు. దర్యాప్తు జరుపుతామని, సంబంధిత అధికారులు విచారణ చేపడతారని వివరించారు. ఈ సన్మాన కార్యక్రమంతో బీసీసీఐకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. "ఇది దురదృష్టకరమైన ఘటన. విజయోత్సవ వేడుకలు విషాదంగా మారాయి. ప్రియమైన వారిని కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని తెలిపారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే విజయోత్సవ కార్యకలాపాలను ముగించాలని నిర్వాహకులను ఆదేశించామని అరుణ్ ధుమాల్ పేర్కొన్నారు. "ఆర్సీబీ విక్టరీ వేడుక ప్రణాళిక ప్రకారం జరిగిందా లేదా అనేది తెలియరాలేదు. నేను ఆర్సీబీ ప్రతినిధులతో మాట్లాడినప్పుడు, స్టేడియం లోపల బాగా రద్దీ ఉందని చెప్పారు. బయట ఏం జరుగుతుందో బహుశా వారికి తెలియదేమో. త్వరగా ఈవెంట్‌ను ముగించాలని కోరగా, అందుకు హామీ ఇచ్చారు" అని అరుణ్ ధుమాల్ పేర్కొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ కు జన్మదిన వేడుకలు

**తాండూర్ జూన్ 04(ప్రజాక్షేత్రం):**

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుదవారం వికారాబాద్ లోని స్పీకర్ ప్రసాద్ కుమార్ నివాసంలో తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డితో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతం కేక్ కట్ చేసి వారిని శాలువాలతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో కోటిపల్లి ఏఎంసీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి, పెద్దెముల్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, టిపీసీసీ మైనార్టీ కన్వీనర్ ఎండి రియాజ్, వికారాబాద్ జిల్లా మహిళా మాజీ అధ్యక్షురాలు శోభారాణి, సొసైటీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, కోట్ పల్లి బందప్ప తదితరులు పాల్గొన్నానీ శుభాకాంక్షలు తెలియజేసారు.



# కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

**రేగొండ జూన్ 04(ప్రజాక్షేత్రం):**కోరిన వారి కొంగు బంగారం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి.. నిష్టతో నమ్మి కొలిచిన భక్తుల కష్టాలు తీర్చే స్వామి.. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన నాణ్యతతో పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. బుధవారం కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అతిథి గృహంలో ఎమ్మెల్యే జీఎస్సార్ ఆలయ కమిటీ చైర్మన్, దేవాదాయ శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై అధికారులు, గుత్తేదార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. గణపురం మండలం బుద్దారం నుండి రేగొండ మండలంలోని కొడవటంచ వరకు జరుగుతున్న రెండు వరుసల రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భాగిర్దిపేట స్టేజీ, రేగొండ పోలీస్ స్టేషన్, లింగాల క్రాస్ వద్ద జరుగుతున్న ఆర్చి పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఆలయ గర్భ గుడి పనులు, కాంపౌండ్ వాల్, ఆలయ మాడ వీధుల్లో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. అన్ని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంకు ఆహ్వానించనున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే బాలాలయంలో ప్రత్యేక పూజలు చేసి, గర్భగుడి వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు.





# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి రెవెన్యూ సదస్సులు

**పెద్దేముల్ జూన్ 04(ప్రజాక్షేత్రం):**రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని పెద్దేముల్ మండల నాయబ్ తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పెద్దేముల్ మండలంలోని జనగాం గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, మండలం మొత్తంలో గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల నుండి రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. మండల ప్రజలు మీ మీ గ్రామాలలో నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాలలో తమ భూముల సమస్యలను దరఖాస్తు చేసుకుని పరిష్కారం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జనగాం గ్రామంలో సర్వే నంబర్ మిస్సింగ్ గల దరఖాస్తులు 4, డిఎస్ పెండింగ్ 2, నేమ్ కరెక్షన్ 1, పెండింగ్ సక్సేషన్ 3 మొత్తం 10 దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించడం జరిగిందన్నారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నయబ్ తహసీల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రిచర్డ్స్ సైమన్, రెవెన్యూ సిబ్బంది ముస్తఫా, శ్రీనివాస్, హరీష్, జనార్ధన్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ చైతన్య వేధిక రాష్ట్ర కార్యదర్శి గా ఏకగ్రీవ ఎన్నిక

**నంద్యాల జూన్ 04(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో మాత్రమే బీసీల జపం చేస్తూ, అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలను విస్మరిస్తున్న రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పాలన్న లక్ష్యంతో బీసీ చైతన్య వేధిక ఆధ్వర్యంలో, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నాడు విజయవాడ నగరంలోని గాంధీనగర్ లో ఉన్న ప్రెస్ క్లబ్ నందు బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస రావు సారధ్యంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా నుండి బీసీ చైతన్య వేధిక రాష్ట్ర కార్యదర్శిగా నందవరం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. అనంతరం జాతీయ అధ్యక్షులు వి. శ్రీనివాసరావు రాష్ట్ర కార్య దర్శిగా ఉత్తర్వుల పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నందవరం శ్రీనివాసులు పాత్రికేయులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో బీసీలు ఎన్నిల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలకు గుర్తుకు వస్తారని, ఎన్నికల అనంతరం బీసీల పరిస్థితి, అధోగతి గా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో బీసీలు 65% ఉన్నపటికీ, అగ్రవర్ణాల చేతుల్లో బీసీల భవిష్యత్తు వుందని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా బీసీలు ఏకం కావాలని, రాజ్యాంగంలోని బీసీల హక్కుల పోరాటం చేయడానికి ముందడుగు వేయాలని పిలుపు నిచ్చారు. జాతీయ అధ్యక్షులు వి. శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షులు అన్నం వెంకటేశ్వర రావు లు నా మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా వంతు భాద్యత గా బీసీ చైతన్య వేధిక ను బలోపేతం చేస్తానని, వారికి ఎల్లప్పుడూ విధేయుడు గా నావంతు బాధ్యతలను నిర్వహిస్తామని తెలిపారు.





# మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటాం..


- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి బాటలో ఓగులాపూర్.
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ సందర్భంగా గ్రామస్తులు

**చిగురుమామిడి జూన్ 04(ప్రజాక్షేత్రం):**కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఓగులాపూర్ గ్రామం అభివృద్ధి బాటలో వెళ్తుందని,తమ గ్రామానికి చెందిన ఎనిమిది మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న అనంతరం వారు విలేకరుల సమావేశంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లు కోసం ఎన్నో రోజులు వేచి చూసామని, డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వకుండా గత ప్రభుత్వంలో నానా ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు.2009నుండి ఒగులాపూర్ గ్రామాన్ని పట్టించుకున్న వారే లేరని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీసీ రోడ్లు,ఇందిరమ్మ ఇండ్లు,రోడ్లు మంజూరు చేశారని ప్రభుత్వానికి రుణపడి ఉంటామని చెప్పారు. అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని ఎవరు ఆధర్య పడొద్దు అని కాంగ్రెస్ నాయకులు ధైర్యం చెప్పారు. ఓగులాపూర్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బద్దం నారాయణ రెడ్డి,ఏలేటి వెంకటరెడ్డి,బద్దం అనంతరెడ్డి, బద్దం సుధాకరెడ్డి, ఇల్లందుల రాధా కృష్ణ, యేండ్ర అనిల్,బోయిని కానుకయ్య, పాలేపు నాగరాజు, లింగయ్య,ఇందిరమ్మా ఇల్లు లబ్దిదారులు కావ్వంపెల్లి లక్ష్మి, కావ్వంపెల్లి లలిత,బోయిని కృష్ణవేణి,బూడిద చంద్రకళ,జెల్ల సరిత, యేండ్ర సారవ్వ,లొకిని రాజవ్వ,పాలేపు అరుణ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈనెల 5న పెరకపల్లేలో పోచమ్మ తల్లివిగ్రహ ప్రతిష్ట

- 06న పెద్ద ఎత్తున పోచమ్మ బోనాలు..
- ఆలయం వద్ద కొనసాగుతున్న హోమం కార్యక్రమాలు.

**సైదాపూర్ జూన్ 04(ప్రజాక్షేత్రం):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లే గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయం వద్ద రెండు రోజులుగా హోమం కార్యక్రమాలు, కుంకుమ పూజలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఈనెల 5న గురువారం ఉదయం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5న పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.6న పోచమ్మ బోనాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పాలకుర్తి సుబ్రమణ్య శర్మ చేతుల మీదుగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోతరాజు శ్రీనివాస్, ముత్యాల మల్లేష్ యాదవ్, ప్రముఖ డాక్టర్ పోతురాజు శ్రీనివాస్,లచ్చయ్య,మల్లేశం,వేణు,వేణుగోపాల్,శ్రీనివాస్, లచ్చయ్య, కరుణాకర్, కనకయ్య,జక్కోజ్ కుమార్, నాగభూషణం,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# శ్రీ చైతన్య పాఠశాలలో మీ పిల్లలను చేర్చి మోసపోవద్దు

**వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు**

**వలిగొండ,జూన్ 04(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో మీ పిల్లల్ని చేర్చి మోసపోవద్దు అన్నారు.గతంలో హడావుడిగా ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల ప్రారంభించి వందల సంఖ్యలో అడ్మిషన్లు తీసుకొని పేద మధ్యతరగతి తల్లిదండ్రులను మోసం చేసిన పరిస్థితి ఉందన్నారు.ఈ సంవత్సరం ఎలాంటి పర్మిషన్ లేకుండా బహిరంగంగా ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్ వర్క్ ప్రారంభించి అడ్మిషన్లు తీసుకుంటున్నా జిల్లా విద్యాధికారి స్పందించడం లేదన్నారు.గతంలో ఉన్న జిల్లా విద్యాధికారి శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలపై కేసు నమోదు చేసి ఆ పాఠశాలను సీజ్ చేయడం జరిగింది అన్నారు. ప్రస్తుతం ఉన్న జిల్లా విద్యాధికారి వచ్చిన తర్వాత చైతన్య పాఠశాలపై ఎస్ఎఫ్ఐగా ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని మాటలు చెప్పి దాటేవేస్తున్న పరిస్థితి ఉంది అన్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు.వలిగొండ మండలంలో ఉన్న చైతన్య పాఠశాలల తో పాటు జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు.ఒకవైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బడుల ద్వారా పేద మధ్య తరగతుల విద్యార్థులను అభివృద్ధి చేస్తాం అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం చెప్తా ఉంటే మరోవైపు బడిబాట ద్వారా ఉపాధ్యాయులు అడ్మిషన్ వర్క్ చేస్తా ఉంటే జిల్లా విద్యాధికారి ప్రైవేటు పాఠశాలల తొత్తుగా మారడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే జిల్లావ్యాప్తంగా అనుమతులు లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేకపోతే ఎస్ఎఫ్ఐ గా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలో ఉద్యమాలు నిర్వహించి శ్రీ చైతన్య పాఠశాలతో పాటు జిల్లా వ్యాప్తంగా అనుమతులు పాఠశాలలు చర్యలు వరకు పోరాటాల నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పట్టణ కార్యదర్శి సాయి మండల కమిటీ సభ్యులు ప్రణీత్,మణికంఠ రెడ్డి,ఏసోప్ బంటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 88వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేసిన నగర మేయర్

**గాజువాక,జూన్ 04(ప్రజాక్షేత్రం):**

పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన గాజువాక నియోజవర్గం పరిధిలోని జూన్ 6 లో 88 వ వార్డులో గల యాదవ జగ్గరాజుపేట, దువ్వాడ సెక్టర్ 1,ఇంద్రనగర్, మంగళ పాలెంలో పరదేశమ్మ కాలనీ, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీ ప్రాంతాలలో సుమారు రూ.144.51 లక్షల వ్యయంతో 88 వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు తో కలిసిపలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టిందని, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మరియు శాసనసభ్యులు సారథ్యంలో మన పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ముందుగా నగర మేయర్ గాజువాక పరిధిలోని యాదవ జగ్గరాజుపేట లో రూ.19.95 లక్షల వ్యయంతో సిసి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి, దువ్వాడ సెక్టర్ 1 లో రూ.40.62 లక్షల వ్యయంతో ఖాళీ స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణానికి, ఇంద్రానగర్ రూ.43.98 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపనలను చేశారు. అనంతరం మంగళ పాలెం లో గల పరదేశమ్మ కాలనీలో రూ.19.98 లక్షల నిర్మించిన కమ్యూనిటీ హాల్ కు, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో రూ.19.98 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ లను స్థానిక కార్పొరేటర్ తో కలిసి ప్రారంభోత్సవాలను చేశారు. అనంతరం జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీ నివాసితులు , స్థానిక కార్పొరేటర్ మొల్లి ముత్యాలు మాట్లాడుతూ ఈ కాలనీలో ప్రధానంగా తాగునీటి సమస్య ఉందని ,రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా జరుగుచున్నదని, వీధిలైట్లు సరిగా లేనందున పాములు సంచరిస్తూ చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, బస్సు సౌకర్యం కూడా సరిగాలేదని, సుమారు తొమ్మిది వేల



గృహాలు ఉన్న ఈ ప్రాంత ప్రజలకు అన్ని మౌలిక వసతులతో కూడిన స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని మేయర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులతో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీ ప్రజలకు అవసరమగు మౌలిక సదుపాయాలను తాగునీటిని, వీధిదీపాలను, స్మశాన వాటిక ఏర్పాటుకు అధికారులతో కలిసి చర్చించి వెంటనే కార్యాచరణ చేపడతామని మేయర్ నివాసితులకు తెలిపారు.ఈ కార్యక్రమంలోజోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి, కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం. ఆర్. ఎస్. అప్పారావు , ఉప కార్యనిర్వాక ఇంజనీర్లు ,సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు .



# మృతుల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించిన వడ్డేపల్లి సూరి

**వడ్డేపల్లి,జూన్ 04(ప్రజాక్షేత్రం):**వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ పట్టణంలోని ఎడవ వార్డు జమ్మలమడుగు కాలనీకి చెందిన కురువ నారాయణ కుమారుడు వెంకటేష్(40) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందారు.అలాగే వడ్డేపల్లి లోని ఆరో వార్డుకు చెందిన బోయ సంజన్న క్యాన్సర్ వ్యాధితో కొంతకాలంగా బాధపడుతూ మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న వడ్డేపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ ఆర్ ఎస్ కరుణ భర్త వడ్డేపల్లి సూరి మృతుల గృహాల కి వెళ్లి భౌతికాయల కి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాల సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా దహన ఖర్చుల నిమిత్తం మృతుల కుటుంబ సభ్యులైన కురువ నారాయణకు రూ.5 వేలు.మృతుడు బోయ సంజన్న కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు.

# అప్పన్న సాక్షిగా అనుమతి లేకుండా అదనపు అంతస్తు నిర్మాణం

**సింహాచలం,జూన్ 04(ప్రజాక్షేత్రం):**



98 వ వార్డ్ సింహాచలం గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా నిర్మాణం స్పందించని జోన్ 8 టౌన్ ప్లానింగ్ అధికారులు అదే దారిలో స్థానిక సచివాలయం సిబ్బంది ఈ నిర్మాణం వెనుక భారీ స్థాయిలో ముడుపులు అనుమతి లేకుండా అదనపు అంతస్తు నిర్మించడంలో బిల్డర్లు ముందుంటున్నారు. జీవీఎంసీకే కట్టాల్సిన పన్నును ఎగవేయడంతో పాటు టిడిఆర్ తీసుకోకుండానే అదనంగా మరో అంతస్తు నిర్మిస్తూ లాభ పడుతున్నారు. ఈ విషయం స్థానిక జోనల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి సమీపంలోని సచివాలయం సిబ్బందికి సమాచారం ముందుగానే బిల్డర్ ఇస్తున్నట్లుగా తెలిసింది. అయితే తన నిర్మాణానికి అడ్డు చెప్పకుండా ఉండడానికి కొంత మొత్తాన్ని గిఫ్ట్ కింద ఇస్తున్నట్లుగా కూడా తెలిసింది. ఇలాంటిదే 98 వ వార్డు జోన్ 8 పరిధిలో ఉన్న సింహాచలం గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఓ బిల్డర్ అపార్ట్మెంట్ నిర్మాణాన్ని చురుకుగా సాగిస్తున్నాడు. జీవీఎంసీ ఇచ్చిన ప్లానుకు విరుద్ధంగా నిర్మించడమే కాకుండా అదనంగా మరో అంతస్తు నిర్మాణాలు కూడా చేపట్టాడు. ఈ విషయం స్థానిక జోనల్ కార్యాలయం సిబ్బందికి అధికా రులకు తెలిసే జరుగుతున్నట్లుగా స్థానికులు చెబుతున్నారు. జీవీఎంసీకే కట్టాల్సిన బిల్డింగ్ ఫీజును ఎగవేయడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టడం వెనుక సిబ్బంది అధికారుల సహకారం ఉన్నట్లుగా తెలుస్తోంది. స్థానిక సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ కూడా ఈ వ్యవహారంలో తన చేతివాటాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాడు. స్థానికంగా బిల్డింగ్ పై పలు ఫిర్యాదులు వస్తున్న ఇంతవరకు సిబ్బంది గానీ అధికారులు గానీ ఈ బిల్డింగ్ చుట్టుపక్కలకు రాకపోవడం సిగ్గుచేటు. తమ వాటా తమకు వచ్చింది కదా ఎలా కట్టుకుంటే మా అవినీతిపై మనకేమి లే అన్న తీరు అధికారుల్లోని సిబ్బంది లోను కనిపిస్తోంది. దీంతో బిల్డర్ ఇష్టారాజ్యంగా నిర్మాణపు పనులు సాగిస్తున్నారు. ప్రస్తుతం సింహాచలం గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణంలో ఎన్నో లోటుపాట్లు ఉన్నాయి. తక్షణమే అధికారులు ఫీల్డ్ ఎంక్వయిరీ చేయాలని, అనుమతి తీసుకోకుండా మరో అంతస్తు నిర్మించడం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పోలీస్ కమిషనర్ను మారుస్తే విశాఖ ప్రమాదకర పరిస్థితి చేరుకుంటుంది

- **పోలీస్ కమిషనర్ను మార్చడానికి ఓ కీలక ఎమ్మెల్యే ప్రయత్నం**
- **ప్రస్తుత సిపి వల్ల శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి**
- **సిపి ని బదిలీ చేయకుండా కొనసాగించాలి**
- **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి**



**భీమిలి,జూన్ 04(ప్రజాక్షేత్రం):** పోలీస్ కమిషనర్ శంకభత్ర బాగ్చీ ని మార్చాలని ప్రయత్నం చేస్తున్నారని, అది ఎంత మాత్రం తగదని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ బుధవారం మధ్యాహ్నం భీమిలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ప్రస్తుత పోలీస్ కమిషనర్ వల్ల క్రైమ్ రేట్ తగ్గిందని, శాంతి భద్రతలు అదుపు లో ఉన్నాయని అన్నారు. సిపిని మరో రెండేళ్లు కొనసాగించాలి, ఇది ప్రజల అభీష్టం. విశాఖలోని ఒక కీలక తెలుగుదేశం ఎమ్మెల్యే సీపీని మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విశాఖ లో ఈ ఎమ్మెల్యే, వారి అనుచరులు మాఫియాలా తయారయ్యి పోలీస్ స్టేషన్లను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. తనపై జరిగిన దాడి విషయం సిపి దృష్టికి తీసుకు వెళ్ళినప్పుడు ఆయన ఏసీపీకి చెప్పినప్పటికీ కేసు నమోదు చేయలేదని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాలను సైతం ధిక్కరించే విధంగా ఈ ఎమ్మెల్యే ఆదేశాలిస్తున్నారు. ఈ సీపీ ని మార్చేస్తున్నామని అతను ప్రచారం చేసుకుంటున్నాడు. కాబట్టి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తున్నాం పోలీస్ కమిషనర్ ని మార్చకూడదు కొనసాగించాలి. ఈ సిపి వచ్చాక శాంతి భద్రతలు కంట్రోల్ లో ఉన్నాయి, ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్నారు, ఫోన్ చేసిన స్పందిస్తున్నారు. ఈ సిపీని మారుస్తే విశాఖ ప్రమాదకర పరిస్థితి చేరుకుంటుంది ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది రాజకీయ నాయకులు అనుచరులు సిపిని మారుస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారు. సిపిని కొనసాగించాలని ప్రజల ఆకాంక్ష అని తెలిపారు.

**ఎన్టీఆర్ జయంతి పై వచ్చిన జీవో పై పల్లా పాత్ర ఏంటి ?**

ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వపరంగా నిర్వహించాలని విషయంపై వచ్చిన జీవో విడుదల విషయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పాత్ర ఉందని ప్రచారం చేసుకుంటున్నారని, దీని పై నిజా నిజాలు ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. వాస్తవానికి ఈ విషయంపై తెలుగు శక్తి మొదటి నుంచి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామన్నారు. గత మూడు నెలలుగా ఈ విషయమే పోరాటం చేస్తున్నట్టు గుర్తు చేశారు. పల్లా అనుచరులు ఎమ్మెల్యే వల్లే ఎన్టీఆర్ జీఓ వచ్చినట్టు ప్రచారం చేసుకోవడం దుర్మార్గమన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**నర్సింహులపేట, జూన్ 04(ప్రజాక్షేత్రం):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్తకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు. బుధవారం మండలంలోని పెద్దనాగారం క్లస్టర్ పరిధిలోని రైతు వేదిక కార్యాలయంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఎన్నో సంవత్సరాల నుండి భూ సమస్యల కోసం ఇబ్బంది పడుతున్న రైతులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు, ఆర్ ఐ అఖిల్, పంచాయతీ కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి, సాత్విక్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# పెద్ద ధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీ దగ్గర రైతుల పై జరిగిన దాడి హేయమైన చర్య

- **ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే రద్దు చేయాలి**
- **సిపిఐ ఎంఎల్,న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు బీరెల్లి దానయ్య,జమ్మిచెడ్ కార్తీక్**

**జోగులాంబ గద్వాల,జూన్ 04(ప్రజాక్షేత్రం):** జిల్లా కేంద్రం లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలోసి పిఐ ఎంఎల్,న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు బీరెల్లి దానయ్య,జమ్మిచెడ్ కార్తీక్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామములో నిర్మిస్తున్న విషపూరిత ఇథనాల్ ఫ్యాక్టరీ ఆపాలని ప్రజలకు వ్యతిరేకంగా నిర్మించాలనుకున్న ఫ్యాక్టరీని వెంటనే రద్దు చేయాలని,పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ దగ్గర జరిగిన దాడిలో ఓ దళిత మహిళల తీవ్రంగా గాయపడిందని,ఒక మహిళతో పాటు పలువురికి గాయాలు అయ్యాయని,ఘర్షణ వాతావరణాన్ని నెలకొల్పే విధంగా చేస్తున్న యాజమాన్యాన్ని,ప్రైవేట్ సైన్యాన్ని వెంటనే అదుపులోకి తీసుకోవాలని,రాత్రికి రాత్రే మిషన్లను,కంటైనర్లను తీసుకువచ్చి ఒక యుద్ధ వాతావరణం కల్పించడం దానికి పోలీసులు వత్తాసు పలకడం సమంజసంగా లేదని,పోలీసులు ప్రజలకు మద్దతునిస్తున్నారా? యాజమాన్యానికి మద్దతునిస్తున్నారా?గతంలో ప్రజా ప్రతినిధులు ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకించారని ముఖ్యంగా మాజీ సంపత్ గతంలో జరిగిన దీక్షలను విరమిస్తూ ఫ్యాక్టరీ నిర్మించకుండగా తాను చూసుకుంటానని ఆ బాధ్యత తనదే అని ప్రజల కు హామీ ఇవ్వడం జరిగిందని,ఈ హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నాం అని అన్నారు. ముఖ్యంగా రెవెన్యూ అధికారులు పదేపదే ప్రజల్ని ఒప్పించడానికి చేస్తున్న ప్రయత్నాల్ని విరమించుకొని ఈ ప్రాంతం నుండి విషపూరితమైన కర్మాగారాన్ని ఎత్తివేయడానికి కృషి చేయాలని,ఆ దిశగా అధికారుల ప్రయత్నాలు జరగకుండా ప్రజలపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయమని వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని పనులను ఆపి వచ్చిన ప్రైవేటు సైన్యాన్ని బైండోవర్ చేసుకోవాలని ,జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని అక్కడికి వచ్చిన బౌన్సర్లను వెంటనే వెనక్కి పంపాలని, ప్రజల మద్దతు లేకుండా చేస్తున్న ఈ దుర్మార్గమైన చర్యను తీవ్రంగా ఖండిస్తూ ప్రజల తరఫున ప్రభుత్వాలు పనిచేయాలని ధనవంతుల తరఫున పనిచేయటం మానుకోవాలని,రాజకీయ మద్దతు లేకుండా యాజమాన్యం ఇంతటి దౌర్జన్యానికి ఒడిగట్టలేదని వెంటనే అక్కడ నిర్మాణాలని జరపకుండా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక వైపు రైతులకు మేలు చేస్తామని చెబుతూనే లో లోపల ఇలాంటి దారుణానికి పాల్పడటం అన్యాయమని అన్నారు.రియల్ ఎస్టేట్, వాణిజ్య వ్యాపారాల కోసం భారీ మొత్తంలో పొలాలు కొనుగోలు చేయడంతో రాను రాను వ్యవసాయ ఇతర పంటలు పొలాలు సాగుబడి తగ్గిపోయి,తినడానికి భారీ మొత్తంలో డబ్బు వెచ్చించే ధాన్యం కొనుగోలు చేయాల్సిన దుస్థితి దాపారిస్తుందని వెంటనే ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం రద్దు చేయకపోతే త్వరలోనే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరీష్,గంజిపేట కోళ్ల అంజి,సుధాకర్ బాలు, పవన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **నివారణ చర్యలు, ముందస్తు ప్రణాళిక రూపొందించాలి**
- **టీబి నివారణకు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి,పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**
- **ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన**
- **జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,**

**మహబూబాబాద్, జూన్ 04(ప్రజాక్షేత్రం):** ప్రస్తుత వాతావరణం పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలకు, ప్రతి ఒక్కరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రచారం నిర్వహించి, వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు జిల్లా కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలులెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ రాములు, డాక్టర్ జగదీష్, డాక్టర్ వెంకట్, లతో కలిసి సీజనల్ వ్యాధులు, టీబి నివారణ తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా జిల్లాలోనీ ప్రజలకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు సమావేశాలు నిర్వహించాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య, విషజ్వరాల పై పూర్తి అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీలు, పట్టణస్థాయిలో మున్సిపల్ వార్డులలో విద్యాసంస్థలలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని, అందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యాశాఖ, మెప్మా, స్వయం సహాయక బృందాలు, తదితర సాధనాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో టిబి నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కాలేజీలు ప్రకటించిందని, జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, గ్రామాల వారీగా సర్వే నిర్వహించి, ప్రస్తుతం ఉన్న నివేదికల ప్రకారం ప్రత్యేక మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని హాస్పిటల్లో అన్ని వసతులు కల్పించాలని, ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు, ఈ సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే రద్దు చేయాలి

- **ఇథనాల్ ఫ్యాక్టరీ దగ్గర రైతులపై జరిగిన దాడి హేయమైన చర్య**
- **దాడిని తీవ్రంగా ఖండించిన డి.శేఖర్ నాయుడు**



**జోగులాంబ గద్వాల జిల్లా,జూన్ 04(ప్రజాక్షేత్రం):**జోగులాంబ గద్వాల జిల్లా,రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామములో నిర్మిస్తున్న విషపూరిత ఇథనాల్ ఫ్యాక్టరీ ఆపాలని ప్రజలకు వ్యతిరేకంగా నిర్మించాలనుకున్న ఫ్యాక్టరీని వెంటనే రద్దు చేయాలని,ఇథనాల్ ఫ్యాక్టరీ దగ్గర రైతులపై జరిగిన దాడి హేయమైన చర్య అని,ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం రద్దు చేయకపోతే త్వరలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధం అని డి.శేఖర్ నాయుడు తెలిపారు.




## ఆర్మూర్ ప్రాంతంలోనే దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

- స్నేహ సొసైటీఫర్ రూరల్ రికన్స్టేషన్ ఆధ్వర్యంలో
- జూన్ 6 శుక్రవారం రోజున దివ్యాంగుల బడిబాట కార్యక్రమం.
- 18 సంవత్సరాల లోపు మానసిక వికలాంగులు హాజరుకావలెను.

**ఆర్మూర్,జూన్ 04(ప్రజాక్షేత్రం):** ఆర్మూర్ పట్టణంలో ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కార్యదర్శి డాక్టర్ సిద్దయ్య మాట్లాడుతూ ఆర్మూర్ ప్రాంతంలోని దివ్యాంగుల ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పిలుపునిచ్చారు.మానసిక వికలాంగుల మరియు అందుల ప్రత్యేక అవసరాల గుర్తింపు శిబిరాన్ని శుక్రవారం 6 తేదీన ఆర్మూర్ బస్టాండ్ ఎదురుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ లో నిర్వహిస్తున్నామని దీనిని ఆర్మూర్ నియోజకవర్గ ప్రాంతాల దివ్యాంగులు ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.18 సంవత్సరాల లోపు మానసిక వికలాంగులు,అంతత్వం ఉన్న పిల్లలు మాత్రం హాజరు కావాలని అన్నారు.బుద్ధి వికాసం చెందిన మానసిక వికలాంగులు,చదువులో వెనుకబడి ఉండటం చదివిన వెంటనే మర్చిపోవడం జ్ఞాపక శక్తి తక్కువ ఉండడం అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాధానం చెప్పకపోవడం డౌన్ సింఢ్రోమ్,ఆటిజం,ఏ డి హెచ్ డి తో బాధపడుతున్న వారు హాజరుకావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లైండ్ టీచర్ పరమేశ్వరి,శారద,సౌందర్య,పద్మ,రవి,మౌనిక,వీణ ఉన్నారు.



## బలరాం నాయక్ ని ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**మహబూబాబాద్, జూన్ 04(ప్రజాక్షేత్రం):** మహబూబాబాద్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులుగా ప్రజల మద్దతుతో అఖండ మెజార్టీతో గెలిచి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోరిక బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే శాలువాలతో సత్కరించి పూల బొకేలు, ఇచ్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ్ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, మాజీ జెడ్పిటిసిలు హెచ్ వెంకటేశ్వర్లు, బండారు వెంకన్న, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, గూగులోత్ దసరు నాయక్, మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, జూలకంటి సీతారాం రెడ్డి, నూనావత్ రమేష్ నాయక్, రాము గౌడ్, బానోత్ వెంకన్న, చిదురాల వసంత్ రావు, వేముల శ్రీనివాస్ రెడ్డి, గుజ్జునూరి బాబురావు, నెల్లికుదురు మండలాధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గూగులోత్ వంశీ నాయక్, షేక్ రియాజ్ అన్సారి, మాలోత్ అరుణ్ నాయక్, భాస్కర్, తుల ప్రణయ్, ఫరూక్, హస్సేన్, భరత్, రషీద్ ఖాన్, సతీష్, అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## వినికిడి లోపాలతో బాధపడుతున్న బాలుడిని చూసి చలించిన ఈ ఎన్ టీ డా.ప్రణయ దీపిక హృదయం

- స్పందించిన ఏఐసిసి కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్
- రూ.8 లక్షల ఎల్ ఓ సి లెటర్ అందచేత.

**ఎర్రవల్లి,జూన్ 04(ప్రజాక్షేత్రం):** అలంపూర్ నియోజక వర్గం,ఎర్రవల్లి మండల పరిధిలోని ధర్మవరం గ్రామానికి చెందిన కుమ్మరి రాముడు కుమారుడు బద్రీనాథ్ కు పుట్టుకతోనే చెవులు వినపడకపోవడం తో మాటలు రావడం లేదు అని అలంపూర్ మాజీ శాసనసభ్యులు,ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడం తో సంపత్ కుమార్ కుమార్తె,ఈ ఎన్ టీ డాక్టర్ శ్రీమతి ప్రణయ దీపిక సూచనల మేరకు కోఠి ఈ ఎన్ టీ ఆసుపత్రిలో చికిత్స చేయించడానికి కృషి చేసింది.అందుకు గాను సంపత్ కుమార్,రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి బాలుడికి వినికిడి యంత్రాల అమరిక కొరకు రూ.8 లక్షల ఎల్ ఓ సి మంజూరూ చేయించి సంబంధిత కాపీని డా.ఎస్.ఎ.సంపత్ కుమార్ ,వారి కుమార్తె డా.ప్రణయ దీపిక,కుమారుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దీపక్ ప్రజ్ఞ,కాంగ్రెస్ నాయకుడు మదు నాయుడు కలిసి బాధితుడికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందేబోయిన వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డా.ఎస్.ఏ సంపత్ కుమార్ ఎల్లవేళలా ప్రజా సేవలో నిమగ్నమై ఉంటారని,ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం వారి నైజమని,అలాంటి నాయకుడి వెంట ఉండటం తమ అదృష్టమని తెలిపారు.

## గోవధ పాపం వెంటాడుతుంది

**ఎమ్మెల్యే రాజాసింగ్**

**హైదరాబాద్ జూన్ 04(ప్రజాక్షేత్రం):** బక్రీద్ పండుగ సందర్భంగా తెలంగాణలోని ప్రతీ జిల్లాలో ఆవులు, ఎద్దులు, దూడలను వధిస్తారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బక్రీద్ సందర్భంగా ఆవు, దూడ లేదా ఇతర జంతువులను వధించినట్లయితే, ఆ పాపాలను తెలంగాణ ముఖ్యమంత్రి భరిస్తారని తెలిపారు. బక్రీద్ కోసం ఎన్నో ఆవులు, దూడలు, ఎద్దులను ఇతర ప్రాంతాల నుంచి నగరానికి తీసుకొచ్చారని రాజాసింగ్ పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై తమ పార్టీకి చెందిన పెద్ద నేతలు కూడా మాట్లాడటం లేదని ఆయన మరోసారి సొంత పార్టీపైనే విమర్శలు గుప్పించారు. ఈ పాపం తమ పార్టీకి చెందిన పెద్ద నేతలకు కూడా తగులుతుందని



ఆయన శాపనార్థాలు పెట్టారు. గోవధ పాపం ఏడు జన్మల వరకు ఉంటుందని రాజాసింగ్ తీవ్రంగా హెచ్చరించారు.

# అట్టహాసంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై సంబరాలు..





- విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్
- బాణా సంచుల పేలుళ్లతో దద్దరిల్లిన బంగారుపాళ్యం.
- జగన్ పాలన నరకాసురుడి పాలన లాంటిది.
- ఇకపై ప్రతి ఏడాది జూన్ 4ను జగన్ పీడ విరగడైన తేదీగా ప్రజలు పండుగ చేసుకోవాలి.
- గద్దె దించారని ప్రజలపైనే కక్ష చూపుతావా వెన్నుపోటు రెడ్డి.
- కూటమి ప్రభుత్వంపై ప్రజలు చూపుతున్న ప్రజాదరణ ఓర్వలేక డ్రామాలు చేస్తున్నది వైసీపి కాదా..??"
- పూతలపట్టు శాసనసభ్యులు డా..కలికిరి మురళీమోహన్.

**బంగారుపాళ్యం జూన్ 04(ప్రజాక్షేత్రం)**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ అట్టహాసంగా జరిగింది. విజయోత్సవ ర్యాలీ సందర్భంగా బంగారుపాళ్యంకు చేరుకున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన తర్వాత ఎమ్మెల్యే మురళీమోహన్ ఆధ్వర్యంలో ప్రారంభం అయిన విజయోత్సవ ర్యాలీలో వేలాది మంది జనసందోహం నడుమ మేళతాలలతో బాణాసంచా పేలుస్తూ, డ్యాన్స్ లు వేసుకుంటూ ముందుకు సాగింది. పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న బిపికెఎన్ కాంప్లెక్స్ వద్ద కేకు కట్ చేసిన ఎమ్మెల్యే నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ ప్రసంగిస్తూ... శాసనాలను తుంగలో తొక్కి, ప్రజా స్వేచ్ఛను నాశనం చేస్తూ దుర్మార్గంగా, రాక్షసంగా ప్రజలను పట్టి పీడిస్తున్న జగన్ రెడ్డిని ప్రజలు గద్దె దించిన రోజుగా రాష్ట్ర ప్రజలంతా పండుగ చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. నరకాసురుడి పాలనను చూపించిన జగన్ రెడ్డి రాక్షస పాలనను విముక్తి కలిగిన రోజుగా జూన్ 4వ తారీఖున ప్రతి ఏడాది ప్రజలు పండుగ రోజుగా జరుపుకుంటారని ఆయన విమర్శించారు. గద్దె దించారని ప్రజలపైనే వెన్నుపోటు రెడ్డి కక్ష చూపుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు చూపుతున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపి డ్రామాలు చేస్తుందని, ఎన్ని డ్రామాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదనే విషయాన్ని జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, అభివృద్ధిని గాలికి వదిలిన జగన్ రెడ్డికి అతని పార్టీకి ప్రజలు గుడ్ బై చెప్పిన రోజుగా జూన్ 4వ తేదీ రాష్ట్ర ప్రజలకు గుర్తుండి పోతుందన్నారు. చంద్రబాబు నాయుడు అభివృద్ధికి మరో పేరు అయితే జగన్ రెడ్డి అభివృద్ధికి బ్రేకులు వేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచి పోతాడని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి ధరణి నాయుడు, మాజీ మండల అధ్యక్షులు ఎన్.పి జయప్రకాష్ నాయుడు, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, తవణంపల్లి మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి మరియు మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దేశ రక్షణలో జవాన్ల సేవలు మరువలేనివి : ఎస్ఐ మాలోత్ సురేష్

**నర్సింహులపేట, జూన్ 04(ప్రజాక్షేత్రం):** భారత సైనికుల సేవలు మరువలేనివని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట ఎస్సై మాలోత్ సురేష్ బుధవారం అన్నారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో భాగంగా సైనికులు చూపిన తెగువకు మండల కేంద్రానికి చెందిన జవాన్ లు ఊదరి యాకయ్య, గుండగాని నాగరాజులను స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం సైనికులకు సంఘీభావంగా త్రివర్ణ పథకాలతో జై హింద్ జై భారత్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడులతో దేశాన్ని అల్లకల్లోలం చేయాలని చూస్తున్న అగ్రమూకలకు భారత సైన్యం తగిన బుద్ధి చెబుతుందని, దేశరక్షణలో సైనికులు ప్రాణాలు తెగించి పోరాటం చేస్తున్నారని తెలిపారు.వీ రమరణం పొందిన భారత ఆర్మీ జవాన్ లు మురళి నాయక్, బిఎస్ఎఫ్ ఏఎస్ఐ ఇంతియాజ్ లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయవాదులు కొండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి, సూరబోయిన సందీప్, నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి, కొమ్ములవంచ మాజీ సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు, మంచాల శ్రీశైలం, జెట్టి రాంమూర్తి, సిరి నాయక్, సురేష్ నాయక్, ఆకుల వంశీ, ఎరనాగి కుమార్, పొడుపుగంటి అంజి తదితరులు ఉన్నారు.

## రైతులు భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

**వలిగొండ,జూన్ 04(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం రైతులు భూ సమస్యల పరిష్కారానికి నిర్వహించే భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగారం,చిత్తపురం గ్రామాలలో రెండవ రోజు సదస్సులు నిర్వహించారు. నాగారంలో కొనసాగుతున్న భూభారతి సదస్సులో కలెక్టర్ పాల్గొని రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకొని వారు ఇచ్చిన సందేహాలను,దరకాస్తులను స్వీకరించి సదస్సుల అనంతరం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పరిష్కారం చేస్తామని అన్నారు.రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించడానికే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తుందని అన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రెండవరోజు సదస్సులు రెండు గ్రామాలలో రైతుల ద్వారా నాగారంలో 15, చిత్తపురంలో 2 అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమం లో తహశీల్దార్ దశరథ,డిప్యూటీ తహశీల్దార్ పల్లవి,రెవెన్యూ అధికారులు మనోహర్,కర్ణాకర్ రెడ్డి,నాగేష్, రెవెన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఆర్థికాభివృద్ధిలో బ్యాంకర్లు ముఖ్య పాత్ర వహించాలి:కలెక్టర్


**కామారెడ్డి,జూన్ 04 (ప్రజాక్షేత్రం):** బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అధ్యక్షతన డీసీసీ,డీఎల్ఆర్సీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బ్యాంకులవారీగా,వివిధ సంక్షేమ శాఖల వారీగా స్వయం ఉపాధి,ఎస్ హెచ్ జి, వ్యవసాయ తదితర రుణాల లక్ష్యాలు,వాటి ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట రుణాలు, విద్య రుణాలు,బ్యాంకు లింకేజీ మహిళా రుణాలు,శ్రీనిధి రుణాలు,స్వయం ఉపాధి రుణాలను సకాలంలో మంజూరు చేసి జిల్లా ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకర్లు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు.డిఆర్డిఏ వారు మహిళా స్వయం సహాయక సంఘాల రుణాల లక్ష్యాలను సకాలంలో సాధిస్తూ,స్వయం సహాయక సంఘాల నుండి రుణ బకాయిలను త్వరగా వసూలు చేయాలని ఆదేశించారు.యువకులకు, లబ్ధిదారులకు,నిరుద్యోగులకు జిల్లా పారిశ్రామిక కేంద్రం ద్వారా అందజేసే రుణాల వివరాలపై అవగాహన కల్పిస్తూ వివిధ బ్యాంకుల లో పెండింగ్ లో ఉన్న రుణాల మంజూరు త్వరగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిఎం డిఐసి లాలు నాయక్ ను ఆదేశించారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాల మంజూరు త్వరగా అయ్యేలా బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా రూ.8204.51 కోట్ల రూపాయల వార్షిక ప్రణాళికను విడుదల చేశారు. వాటిలో ప్రాధాన్యత రంగానికి రూ.6993.58 కోట్లు, ప్రాధాన్యతర రంగాలకు రూ.1210.93 కోట్లు కేటాయించారు.రూ.5666.20 కోట్లతో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్,ఎల్డియం చంద్రశేఖర్, డిడిఎం నాబార్డ్ ప్రవీణ్, ఆర్.బి.ఐ ఏజీఎం రెహమాన్, డిఆర్డిఎ ఏపిడి మురళీకృష్ణ, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్,జూన్ 04(ప్రజాక్షేత్రం):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ వై.నర్సమ్మ (50), చింతల్ ద్వారక నగర్ కు చెందిన బింగి ఆంజనేయులు (62), కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన సి.శ్వేత (21)ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు వై.నర్సమ్మ, బింగి ఆంజనేయులు,సి.శ్వేతలకు 6.10 లక్షల రూపాయలను మంజూరు చేయించి బాధితులకు ఎమ్మెల్యే ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి,గోపాల కృష్ణ,ప్రతాప్ రెడ్డి, వై.పాండు,నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.





## వెన్నుపోటు దినం ర్యాలీలో పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్

**బంగారుపాళ్యం జూన్ 04(ప్రజాక్షేత్రం):** జూన్ చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలో వెన్నుపోటు దినం కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికలకు ముందు ఏవైతే సూపర్ సిక్స్ పథకాలు ఉన్నాయో వాటి అమలు విషయంలో జూన్ 4న వెన్నుపోటు దినంగా శిరీష్ రెడ్డి నివాసం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చిన వైఎస్ఆర్సిపి పూతలపట్టు సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం కి పూలమాలవేసి కాలినడకన భారీ ర్యాలీతో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్లకార్డులతో ఎమ్మార్వో కార్యాలయం వరకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను నినాదాలు రూపంలో సూపర్ సెక్స్ పథకాల గురించి నీకు 15000 నీకు 15000 ఎక్కడ ? అని ఎద్దేవా చేశారు. తల్లికి వందనం గోవిందా, రైతు భరోసా గోవిందా, ఉచిత బస్సు గోవిందా, పోలీస్ వారపు సెలవు గోవిందా, జై జగన్ జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం డాక్టర్ సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను చెప్పి ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి, నమ్మించి మోసం చేశారని, ఇప్పటికైనా సూపర్ పథకాలు అమలు చేయకపోతే, తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని, మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, టన్నుకు 15000 రూపాయలు తగ్గకుండా ఇవ్వాలని తెలియజేశారు కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత పూర్తిగా గాలికి వదిలేసి బుధవారం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఈరోజు కార్యకర్తల పైన దాడులు చేస్తూ వారిపై తప్పుడు కేసులు బనాయిస్తూ అంతులేని అవినీతితో ముందుకు పోతున్నటువంటి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ రోజును వెన్నుపోటు దినంగా ప్రకటిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సర కాలమైంది ఈ సంవత్సర కాలంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి, నమ్మించి మోసం చేశారని, ఇప్పటికైనా సూపర్ పథకాలు అమలు చేయకపోతే , ప్రజలే ఓటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని, అరాచకాలను ప్రశ్నిస్తూ ఏవైతే సూపర్ సిక్స్ పథకాలు ఉన్నాయో దానిని అమలు చేయాలని డాక్టర్ సునీల్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, మాజీ ఎమ్మెల్యే లలిత థామస్, బంగారుపాలెం మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, ఎంపీపీ అమరావతమ్మ, రైతు విభాగ అధ్యక్షులు పాలాక్షి రెడ్డి, మండల యువత అధ్యక్షులు గజేంద్ర, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా, ఆర్టిఐ వింగ్ జె సురేంద్ర, డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడు మిద్దింటి మణిరాజ్, స్టూడెంట్ వింగ్ శైలేష్ బాబు, వైఎస్ఆర్సిపి వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



**వలిగొండ,జూన్ 04(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలో రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వలిగొండ ఎంపీడీవోకు, సాయిరెడ్డి పోసిరెడ్డి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ధ్వంసం చేసిన విషయంపై నాలుగు రోజుల క్రితం వలిగొండ పోలీస్ స్టేషన్లో తెలియచేసినట్టు తెలిపారు.వలిగొండ మండలం మొగిలిపాక మదిరే రేగుల బావికీ వెళ్లే ప్రధాన రహదారి, భూపాల్ రెడ్డి అనే వ్యక్తి ధ్వంసం చేశారని ఆరోపించారు.ఈ విషయంపై ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## పెన్ కాక్ సిలాట్ రజత పతకం సాధించిన బాపట్ల జిల్లా కానిస్టేబుల్

- గతంలో రెండు నేషనల్ మెడల్స్ సాధించిన కానిస్టేబుల్
- కానిస్టేబుల్ వీరంకి నరేంద్రను అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల,జూన్ 04(ప్రజాక్షేత్రం):** జాతీయ స్థాయిలో సత్తా చాటిన కర్లపాలెం పోలీస్ కానిస్టేబుల్ వీరంకి నరేంద్రను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ అభినందించారు.2025 మే 9 నుండి 12 వ తేదీల వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలో కేడి సింగ్ బాబు స్టేడియంలో జరిగిన 13వ జాతీయ స్థాయి పెన్ కాక్ సిలాట్ చాంపియన్ షిప్2025 లో వీరంకి నరేంద్ర సత్తా చాటి రజత పతకం గెలుపొందినాడు. జిల్లా ఎస్పీని స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం అతడు మర్యాద పూర్వకంగా కలిసాడు.ఎస్పీ అతడిని అభినందించి మెడల్ తో సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మే 9 నుండి 12 తేదీలలో లక్నోలో ఇండియన్ పెన్ కాక్ సిలాట్ ఫెడరేషన్ వారు నిర్వహించిన 13వ జాతీయ స్థాయి పెన్ కాక్ సిలాట్ చాంపియన్ షిప్2025 లో బాపట్ల జిల్లా కు చెందిన కానిస్టేబుల్ వీరంకి నరేంద్ర 110 కేజీల విభాగంలో పాల్గొని రజత పతకం సాదించాడన్నారు.క్రీడలలో సత్తా చాటి జిల్లా పోలీస్ ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింప చేస్తూ పతకం సాధించడం అభినందనీయమన్నారు. గతంలో కూడా ఇతడు జాతీయ స్థాయిలో రెండు మెడల్స్ సాధించాడని, 2024లో జరిగిన సెకండ్ ఆల్ ఇండియా పెన్ కాక్ సిలాట్ చాంపియన్ షిప్ లో కాంస్య పతకం,2018లో 3వ అల్ ఇండియా పోలీస్ గేమ్స్ లో కాంస్య పతకం సాధించాడని తెలిపారు. రాబోయే రోజులలో మంచి తర్ఫీదు పొంది అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఎస్పీ ఆకాక్షించారు. జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది క్రీడలలో కూడా పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యం,మానసిక దృఢత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.





# ఏందయ్యా.... హైతబాద్ లో ఈ అక్రమాలు

- షాబాద్ మండలంలో హైతబాద్ పరిధిలో సర్వే నంబర్ 350 లో ఎర్ర మట్టి మాఫియా రోజురోజుకు పెరిగిపోతుంది.
- అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములు అక్రమ ఎర్రమట్టి విక్రయిస్తున్నారు.
- ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు గద్దల వాలిపోతారు.
- ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు చట్టవిరుద్ధం
- ఏటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో ఎర్ర మట్టి టవకాలు.



**ప్రభుత్వ భూమిలో అక్రమంగా తవ్వకాలు చేయడం చట్టవిరుద్ధం మరియు దాని వల్ల పర్యావరణానికి మరియు ప్రజలకు నష్టం వాటిల్లుతుంది. ఇది చట్టపరమైన చర్యలకు మరియు జరిమానాలకు దారితీస్తుంది. మరియు దానివల్ల పర్యావరణానికి మరియు ప్రజలకు నష్టం వాటిల్లుతుంది. అందువల్ల, అక్రమ తవ్వకాలకు వ్యతిరేకంగా నిలబడటం మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం**

**షాబాద్, జూన్ 04(ప్రజాక్షేత్రం):**

మట్టి మాఫియా రోజురోజుకు రెచ్చిపోతోంది. అధికార పార్టీ అండదండలతో అక్రమార్కులు, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దందా కొనసాగిస్తున్నారు. విలువైన ప్రభుత్వ భూముల్లో ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపట్టి విలువైన మట్టిని తరలించేస్తున్నారు. ఈ తవ్వకాలతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి విలువైన వనాలు నేలకూలుతున్నాయి.షాబాద్ మండలంలోని రెవెన్యూ పరిధిలో మట్టి మాఫియా అక్రమ తవ్వకాలకు తెరలేపింది. హైతాబాద్ రెవెన్యూ ప్రాంతంలో పెద్ద సోల్వేట్ సర్వే నంబర్ 350 మొత్తం 120 ఎకరాలు. https://maps.app.goo.gl/WuYM229gijxaFFZB7 గూగుల్ మ్యాప్ ఆధారాలతో. ప్రభుత్వ భూములను గోరాతి ఘోరంగా అక్రమంగా తవ్వకాలు తీస్తున్నారు. ప్రభుత్వ భూమిలో నుండి తవ్వకాలు చేసి దగ్గర్లో ఉన్న కంపెనీలకు తరలిస్తున్నారు.ఒక టిప్పర్ మట్టి 4000 నుంచి 8,000 వరకు టిప్పర్ నంబర్ ప్లేట్ AP26TF2184,TS07UP1035 టిప్పర్లతో కంపెనీలలో డంపింగ్ చేసి అమ్ముతున్నారు. ప్రభుత్వ భూములు కనిపిస్తే మట్టి మాఫియా పదేపదే తోవ్వకుంటుంది రాత్రి వేల టిప్పర్లతో తరలిస్తున్నారు. కొందరు నాయకుల అండదండలతో ,ఈ దందా సాగుతుందని ఆరోపణలు ఉన్నాయి. ఆయా గ్రామాల పరిధిలోని రెవెన్యూ పంచాయతీ కార్యదర్శులు మట్టి అక్రమ రవాణా జరుగుతున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండంతో ప్రభుత్వ భూములు గుంతలుగా మారి నీళ్లు నిలిచాయి, చెడిపోతున్నాయి ఆ గుంటలలో పడి ఎవరైనా గొర్ల కాపరి కానీ మేకల కాపరి కానీ అందులో పడితే ప్రాణాలకే ప్రమాదంగా మారింది. మండల శాఖ అధికారులు తమ పరిధిలో జరిగే అభివృద్ధి పనులను, మట్టిని తరలించేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకున్నా వ్యాపారులు తమ వ్యాపారాన్ని యధేశ్చగా కొనసాగిస్తున్నారు. మండల అధికారులు వెంటనే స్పందించి మట్టి అక్రమ రవాణాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**సర్కారు జాగా ఉందంటే వారికి పండగే**

సర్కారు జాగా ఉందంటే వారికి పండగే. కోట్ల రూపాయల విలువ చేసే స్థలాలను అక్రమంగా కొనసాగుతున్న ఎర్రమట్టి దండ. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం మౌనం వీడడం లేదు. ప్రభుత్వ భూమిని కాపాడుకునేందుకు ఆ గ్రామస్తులు, అక్కడ ఉన్న ఫామ్ హౌస్ ఓనర్లు ఎంతమందికి విన్నవించినా ఫలితం లేకుండా పోతోంది. చివరకు షాబాద్ ఎమ్మార్వో సైతం ఇటీవల ఫిర్యాదు చేశారు. అయినా, ఫలితం లేకుండా పోతోంది. అధికారులు దీనిని అడ్డుకోవడం అటుంచి అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్నారు. అధికారులకు మామూలు ముడుపులు మూడుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఎర్రమట్టికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో... హైతాబాద్ భూములపై అక్రమార్కుల కన్ను పడింది. దీంతో గత కొన్నిరోజులుగా యథేచ్ఛగా తవ్వకాలు సాగిస్తున్నారు. హైతాబాద్ పట్టణానికి చెందిన కొందరు వ్యాపారులు అర్ధరాత్రి 8 గంటల నుంచి 3 గంటల వరకు మట్టిని తరలిస్తున్నారు. ఒక రాత్రి సంపాదన అన్ని పొగ 10వేలు లాభం, దాదాపు ఒక రెండు వారాలు దందా కొనసాగించిన 1,40,000 వస్తుందని ఆరోపణలు. గతంలో పోలీసులు, అధికారులు టిప్పర్లను పట్టుకొని జరిమానా వేసేవారు. ప్రస్తుతం అధికార పార్టీ నేతల అండదండలు ఉండటంతో మట్టి దందాకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. టిప్పర్ ఎర్రమట్టి 4000, గరుసు 8000 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. టిప్పర్ నడిపే వ్యక్తుల సమాచారం హిటాచికి 1200, టిప్పర్ కి 1000 రూపాయలు, మిగిలినవి దందా చేసే వారికి అని ఆరోపణలు. మట్టి అక్రమ తవ్వకాలతో భారీగా గుంతలు పడి... భూమి ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఎంతో విలువైన , ఈ భూముల్లోని సారవంతమైన ఎర్రమట్టిని తరలించేయడం వల్ల ఈ భూములు ఎందుకూ పనికిరాకుండా పోయే ప్రమాదముందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

**అధికారుల అండదండలతోనే ఈ దందా నడుస్తోందా?**

హైతబాద్ గ్రామం లో ఉన్న ఆయా గ్రామాల పరిధిలోని రెవెన్యూ పంచాయతీ కార్యదర్శులు మట్టి అక్రమ రవాణా జరుగుతున్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ముందు ఎన్నో పత్రిక కథలనలో వచ్చిన ఒక్కసారి మాత్రమే టిప్పర్ సేల్స్ చేసి జరిమానా వేసి మళ్లీ వదిలేశారు. ఎర్రమట్టి మాఫియా మళ్లీ దంతా కి దిగారు. ఎన్ని అక్రమాలు జరుగుతున్న అధికారులు సమాచారం అందినప్పుడు పట్టుకుంటున్నారు, వదిలేస్తున్నారు, ఇంకా ప్రభుత్వ భూములు కాపాడే అధికారులే తమ్ముడు పోతున్నారని ఆరోపణలు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారు చుట్టుపక్కల ఉన్న ప్రజలు రైతులు ఆరోపిస్తున్నారు. కరెంటు స్తంభాలు ఉన్నాయని కూడా లెక్కచేయకుండా ఎర్రమట్టి తవ్వారు ఇది ఎంతటి దారుణం అని అక్కడ ఉన్న రైతులు ఆవేదన చెందుతున్నారు.




## ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొదించాలి టీఎస్ యుటిఎఫ్

**ఆత్మకూర్ జూన్ 04(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల విశ్వాసాన్ని పెంపొందించాలని వనపర్తి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ మన పిల్లలే మన ఊరి బడిలోనే చేర్పించాలని నాణ్యమైన విద్యను పొందాలని పేతుల భారాన్ని తగ్గించాలని ఊరే పడిన గాలి కుదిలేసి ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందాల్సిన బాధ్యతలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని వారి పేర్కొన్నారు తల్లిదండ్రుల ఆకాంక్షలను అనుగుణంగా ప్రాథమిక పాఠశాలలో నర్సరీ కేజీ తరగతులను ప్రారంభించకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకుండా తగినంత ఉపాధ్యాయులను సకాలంలో నియమించకుండా ఉన్న ఉపాధ్యాయుల తీరును పరివేక్షించే యంత్రంగా నిర్ణయించకుండా నిర్లక్ష్యం చేస్తుంది కారణంగా ప్రభుత్వ పాఠశాలలో ఆ పట్ల ప్రజల విశ్వాసం సన్నగిలేదని కావున ఈ సమస్యలను అధిగమించి ప్రభుత్వ పాఠశాలలో ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు వరప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి డి కృష్ణయ్య జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య కార్యదర్శులు హమీద్ శ్రీనివాస్ గౌడ్ తిమ్మప్ప అయోధ్య రాముడు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల బాలుడి కిడ్నాప్

**మూడు గంటల్లో కేసును చేదించిన ఏఎస్పీ చైతన్యరెడ్డి**

**కామారెడ్డి,జూన్ 04 (ప్రజాక్షేత్రం):** భిక్షాటన చేసేందుకు రెండేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన ఓ జంట చివరికి పోలీసులకు చిక్కి కటకటాలపాలైంది.కిడ్నాప్ ఘటన కామారెడ్డి పట్టణంలో బుధవారం చోటుచేసుకోగా పోలీసులు మూడు గంటల్లో కేసును ఛేదించారు.కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు.భిక్కనూరుకు చెందిన మక్కాల అనే వ్యక్తి భార్యా పిల్లలతో కామారెడ్డిలో భిక్షాటన చేస్తుంటాడు.

రోజూ మాదిరిగానే మంగళవారం భిక్షాటన అనంతరం రాత్రి సిరిసిల్ల రోడ్డులో ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద నిద్రించారు.అర్ధరాత్రి లేచి చూసేసరికి తమ కుమారుడు హర్షిత్ కనిపించకపోయేసరికి బుధవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఏఎస్పీ ఆధ్వర్యంలో సీఐ, ఎస్సైలు మూడు బృందాలుగా సీసీ కెమెరాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు.ఓ జంట బాబును ఎత్తుకెళ్లినట్లు గుర్తించిన పోలీసులు వారిని కామారెడ్డి రైల్వే స్టేషన్ వద్ద బాబుతో భిక్షాటన చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. కిడ్నాప్ చేసిన జంట దోమకొండకు చెందిన పల్లపు రాజు,పల్లపు శారదగా పోలీసులు గుర్తించారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు.మూడు గంటల్లో బాబు కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులను ఏఎస్పీ అభినందించారు. సమావేశంలో సీఐ చంద్రశేఖర్ రెడ్డి,పట్టణ ఎస్సై శ్రీరాం, సిబ్బంది పాల్గొన్నారు.



# సూట్‌కేసులో మహిళ మృతదేహం

**బాచుపల్లి జూన్ 04(ప్రజాక్షేత్రం):** బాచుపల్లి లోని ఓ నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో దారుణం చోటుచేసుకుంది. విజయదుర్గ ఓనర్స్ అసోసియేషన్ అనే కాలనీలోని నిర్మానుష్య ప్రాంతంలో ట్రావెల్ సూట్‌కేసులో గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. అక్కడ పని చేస్తున్న వాచ్‌మెన్‌కి సూట్‌కేసు నుంచి భరించలేని దుర్వాసన వస్తుండడంతో ఆయన పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న బాచుపల్లి పోలీసులు, డాగ్ స్క్వాడ్‌తో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని సూట్‌కేసును తెరిచి చూడగా, అందులో మహిళ మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండడం గుర్తించారు. మృతురాలి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఆమె వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. శవం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో సుమారు 10 నుంచి 15 రోజుల క్రితమే మృతి చెంది ఉండొవచ్చునని అనుమానం వ్యక్తం చేసారు. ఈ హత్య వేరే చోట చేసి శవాన్ని ఇక్కడికి తీసుకొచ్చి పడేశారా ? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ రవి కిరణ్ రెడ్డి పరిశీలించారు.

**మహిళా మిస్సింగ్ కేసులపై దర్యాప్తు ముమ్మరం**

బాచుపల్లిలో సూట్ కేసులో లభ్యమైన మహిళ మృతదేహం ఆనవాళ్ళ కోసం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. చుట్టుపక్కల ప్రాంతాల వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇటీవల నమోదైన మహిళా మిస్సింగ్ కేసులను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు డాగ్ స్క్వాడ్ బృందం, క్లూస్ టీమ్‌ను రప్పించి ఆనవాళ్ల కోసం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. వాచ్‌మెన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

**దర్యాప్తు కోసం నాలుగు బృందాలు రంగంలోకి**

సూట్ కేసులో లభించిన మహిళ మృతదేహం



ఇక్కడికి ఎలా తీసుకువచ్చారు ? ఏ వాహనంలో వచ్చింది ఎటువైపు నుంచి వచ్చిందనే కోణంలో బాచుపల్లి పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఆ మార్గంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. మహిళపై అత్యాచారం చేశారా.. ? లేక కేవలం హత్య చేసి ఇక్కడ నిర్మానుష ప్రాంతంలో తీసుకువచ్చి పడేసారా ? అనే విషయం నిజాలు వెలుగులోకి తెచ్చేందుకు ప్రత్యేకంగా నాలుగు దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఐ ఉపేందర్ తెలిపారు.



## సిఐఆర్ అప్లికేషన్ ద్వారా బాధితులకు ఫోన్లు అప్పగింత

**ఆత్మకూర్ జూన్ 04(ప్రజాక్షేత్రం):** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచెర్ల గ్రామానికి చెందిన బి. శ్రీనివాసులు S/o వెంకట్వేశ్వర్లు తేదీ. 22.08.2023 న తన ఊరు నుండి తన యొక్క మోటార్ సైకిల్ పై ఆత్మకూరుకు వస్తుండగా మార్గమధ్యలో తన యొక్క మొబైల్ ఫోన్ ని పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా ఈరోజు ఆత్మకూరు పోలీసులు సిఇఐఆర్ అప్లికేషన్ ద్వారా బాధితుని ఫోన్ నీ చిన్న చింతకుంట గ్రామంలో లో ట్రేస్ చేసి ఈరోజు అతనికి అప్పగించడం జరిగింది. 2. ఆత్మకూరు మండలం మొట్లంపల్లె గ్రామానికి చెందిన పుల్ల రాఘవేంద్ర S/o పుల్ల బీసన్న తేదీ. 17.04.2025 న తన యొక్క తన యొక్క మొబైల్ ఫోన్ ని ఇంట్లో ఛార్జింగ్ పెట్టి బయటికి పోయి తిరిగి వచ్చే సరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకు పోవడం జరిగింది.వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా ఈరోజు ఆత్మకూరు పోలీసులు సిఇఐఆర్ అప్లికేషన్ ద్వారా బాధితుని ఫోన్ నీ చిన్న కడుమూరు గ్రామంలో లో ట్రేస్ చేసి ఈరోజు అతనికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయడం ఏమనగా ఎవరైనా తమ యొక్క మొబైల్ ఫోన్ ని పోగొట్టుకున్న లేదా ఎవరైనా దొంగిలించిన వెంటనే సిఇఐఆర్ పోర్టల్ లో తమ ఫోన్ యొక్క వివరాలు నమోదు చేయవలసిందిగా కోరడమైనది.



## దద్దరిల్లిన పెద్ద ధన్వాడ

**పరిశ్రమను వ్యతిరేకిస్తూ రైతుల ఆందోళన,వాహనాలు ధ్వంసం.**

**జోగులాంబ గద్వాల జిల్లా,జూన్ 04(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా,రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా 12 గ్రామాల ప్రజలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. పరిశ్రమ ఏర్పాటు చేయబోమని ప్రభుత్వం హామీ ఇచ్చినా,గాయత్రి కంపెనీ రహస్యంగా పనులు ప్రారంభించడంతో ప్రజాగ్రహం పెల్లుబికింది. ఆగ్రహించిన రైతులు,మహిళలు కంపెనీ వాహనాలను,టెంట్లను ధ్వంసం చేసి నిప్పు పెట్టారు.

## గద్వాల మండల యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కోళ్ల నరసింహ సస్పెండ్




SUSPENSION ORDER

To,
Kolla Narsimha,
Gadwal Mandal Youth Congress President

Subject: Suspension as President of Gadwal Mandal Youth Congress.

Dear Kolla Narsimha,

This is to inform you that, effective immediately, you are suspended as the President of Gadwal Mandal Youth Congress until further notice due to your involvement in anti-party activities and making baseless allegations against senior leaders of the Congress Party.

Further action will be taken after review and consideration of any representation you may make.

Syed Khalid Ahmed
National Secretary,TPYC Incharge

(Jakkidi Shiva Charan Reddy)
President,TPYC

- ఉత్తర్వులు జారి చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు
- మరో ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ

**హైదరాబాద్,జూన్ 04(ప్రజాక్షేత్రం):** సీనియర్ కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసి పార్టీ క్రమశిక్షణను ఉల్లంగించిన సందర్భంగా గద్వాల మండల యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కోళ్ల నరసింహ ను యూత్ కాంగ్రెస్ నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే మానవపాడు మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శేఖర్,జోగులాంబ గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఏసు,అలంపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గణేష్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## ఆర్‌టిసి ఐటిఐ కాలేజీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్ జూన్ 04(ప్రజాక్షేత్రం):** ఐటిఐ విద్యనభ్యసించే వారికి ఆర్‌టిసి శుభ వార్త చెప్పింది. హైదరాబాద్, వరంగల్‌లోని ఆర్‌టిసి ఐటిఐ కాలేజీల్లో వివిధ ట్రేడ్‌లలో ప్రవేశాలకు ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆర్‌టిసి సంస్థ సూచించింది. మోటార్ మెకానిక్ వెహికిల్, మెకానిక్ డిజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో ప్రవేశాలు జరుగుతున్నాయని వెల్లడించింది. ఈ ట్రేడ్‌లలో ప్రవేశం పొందిన విద్యార్థులకు కోరుకున్న టిజిఎస్ ఆర్‌టిసి డిపోల్లో అప్రెంటిషిప్ సౌకర్యం కల్పించన్నుట్లు అధికారులు వెల్లడించారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో ఈ నెల 21లోగా https://iti.telangana.in వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. స్వయం ఉపాధి రంగంలో స్థిరపడాలనుకునే వారికి ఐటిఐ ఒక మంచి అవకాశమని సంస్థ పేర్కొంది. నిరుద్యోగ యువతకు చక్కటి శిక్షణ, బంగారు భవిష్యత్ అందించడంతో పాటు తక్కువ వ్యవధిలో ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఐటిఐ కళాశాలలను ఆర్‌టిసి ఏర్పాటు చేసింది. ఐటిఐ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు హైదరాబాద్ లోని హకీంపేట, వరంగల్ ములుగు రోడ్‌లోని ఐటిఐ కళాశాలలను నేరుగా సంప్రదించవచ్చన్నారు.






## ఎసిపి దాడుల్లో పట్టుబడిన సర్వేయర్, చైన్‌మెన్

**మంచిర్యాల జూన్ 04(ప్రజాక్షేత్రం):**

భూమిని కొలిచేందుకు రూ.లక్ష డిమాండ్ చేసి విడతలు వారీగా లంచం తీసుకొని, మిగిలిన డబ్బుల కోసం వేధిస్తున్న మండల సర్వేయర్, చైన్‌మెన్ ఎసిబి వలలో చిక్కుకున్నారు. ఎసిబి డిఎస్‌పి విజయ్‌కుమార్ సంఘటన వివరాలను విలేకరుల సమావేశంలో బుధవారం వెల్లడించారు. మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలో ఒక వ్యక్తి తన భూమిని కొలిచి ఇవ్వాలని మండల సర్వేయర్ మంజుల, చైన్‌మెన్ ఉదయ్‌లను కోరాడు. అయితే ఇందుకు వారు తమకు లక్షల రూపాయలు కావాలని డిమాండ్ చేయడంతో ఇప్పటికే బాధితుడు రూ.16,500 ఫోన్ పే ద్వారా ఉదయ్‌కి పంపించాడు. రూ.10 వేల నగదు కూడా అతనికి ఇచ్చాడు. అయినప్పటికీ తన పని కాకపోవడంతో బాధితుడు మరోసారి వారిని సంప్రదించగా మళ్లీ నోటీసులు సర్వే చేయాలని, భూమి మీదకు రావాలని, అందుకు రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించగా అతనికి వాయిస్ రికార్డు ఇచ్చి పంపించారు. అందులో రూ.30 వేలకు సర్వేయర్, చైన్‌మెన్‌తో ఒప్పందం చేసుకున్నారు. దీంతో బాధితుడు ఎసిపి అధికారులను ఆశ్రయించాడు. ఎసిబి డిఎస్‌పి విజయ్‌కుమార్ పక్కా ప్రణాళికతో బుధవారం మండల సర్వేయర్ మంజులతోపాటు తన తండ్రికి అనారోగ్యంగా ఉండడంతో ఆయన స్థానంలో పనిచేస్తున్న చైన్‌మెన్ ఉదయ్‌ను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరచనున్నారు.

## ఎర్రగడ్డ ఘటనపై ప్రభుత్వం సీరియస్

- కాంట్రాక్టర్ జైపాల్ రెడ్డిని తొలగిస్తూ ఆదేశాలు
- ఆర్ఎంవో పద్మజపై సస్పెన్షన్ వేటు
- రోగుల అస్వస్థతపై విచారణ
- నమూనాలను పరీక్షలకు పంపామన్న సూపరింటెండెంట్

**హైదరాబాద్,జూన్ 04(ప్రజాక్షేత్రం):**

ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషితాహార ఘటనపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. దీంతో కాంట్రాక్టర్ జైపాల్ రెడ్డిని తొలగిస్తూ, ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఘటన నేపథ్యంలో ఆర్ఎంవో పద్మజను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే, డిశ్చార్జ్ కమిటీ వార్డులో భూపాలపల్లికి చెందిన కరణ్ అనే వ్యక్తి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం చనిపోయాడు. దీంతో ఫుడ్ పాయిజన్ ఘటన వెలుగులోకి వచ్చింది. కరణ్‌తోపాటు 92 మంది అస్వస్థతకు గురయినట్టు తేలింది. వారిలో 18 మందిని మెరుగైన చికిత్స కోసం ఉస్మానియాకు తరలించారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆస్పత్రిలో ప్రత్యేక వంటకాలు చేశారు. డీసీ వార్డు, కోర్టు వార్డుల్లోని రోగులకు భోజనం చేశాక, వాంతులు, విరేచనాలు అయ్యాయి. వారికి చికిత్స అందిస్తుండగా, కరణ్ చనిపోయాడు. తాగునీరు కలిషితమైందా? భోజనం నాసిరకమా? అనేది విచారణలో తేలనుంది. విషయం తెలిసిన తర్వాత ప్రభుత్వం సీరియస్ అయి, ఓ అధకారిపై వేటు వేసింది. భోజనం కాంట్రాక్టర్‌ను తొలగించింది.





## ఇదేనా ప్రజా పాలనంటే?

- సమస్య చెప్పకునేందుకు వెళ్లిన రైతుపై కర్కశత్వమా?
- పోలీసులకు ఎందుకుంత అత్యుత్సాహం
- రైతాంగానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్,జూన్ 04(ప్రజాక్షేత్రం):**

వృద్ధ రైతుపై పోలీసు చేయి చేసుకోవడంపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య చెప్పుకునేందుకు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లిన రైతు పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రజా పాలన ఇదేనా అని నిలదీశారు. సీఎం ఆదేశాలతో ఇంత అత్యుత్సాహం ప్రదర్శించడం పోలీసులకు అవసరమా? ప్రశ్నించారు. నాడు లగచర్ల




లంబాడి రైతన్నల చేతులకు బేడీలు వేశారని, నేడు ఖానాపూర్‌లో వృద్ధ రైతు మెడలు పట్టి గెంటేశారని, ఎద్దేడ్సిన ఎవుసం, రైతేడ్చిన రాజ్యం బాగుపడదన్న సంగతి మరిచిపోవద్దన్నారు. ఇంత క్రూరంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతుపై చేయి వేసిన పోలీసుపై వెంటనే తెలంగాణ డీజీపీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బేషరతుగా యావత్ తెలంగాణ రైతు లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## అర్హులకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్**

**మొయినాబాద్ జూన్ 04(ప్రజాక్షేత్రం):** మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ నియామక పత్రాలు అందజేశారు. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. కాగా మొదటి విడతలో సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు. ఎస్టీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హమీల్లోనూ ఈ వాగ్ధానం చేసింది. ఇందిరమ్మ ఇండ్లు స్కీమ్ ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్టీ, ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు సాయంగా అందిస్తామన్నారు ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య, రవీందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త జైపాల్ రెడ్డి, కుమ్మరి వెంకటేష్, మాజీ సర్పంచులు సత్య నారాయణ, వీరభద్ర స్వామిమాడి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## పేదల భూములు గోశాలకు కేటాయిస్తే ఊరుకునేది లేదు

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**

**మొయినాబాద్ జూన్ 04(ప్రజాక్షేత్రం):** సిపిఎం పార్టీ మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 180 విస్తీర్ణం 99 ఎకరాల భూమిని పరిశీలించి భూమి సాగు చేసుకుంటున్న పేద రైతులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్కేపల్లి వార్డుకు సంబంధించిన సర్వేనెంబర్ 180 విస్తీర్ణం 99 ఎకరాల పేదల భూమిని గోశాలకు కేటాయించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు పేదలు బడుగు బలహీన వర్గాలు దశాబ్దాలుగా ఆ భూమిలో సాగు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారని అలాంటి భూమిని ప్రైవేట్ గోశాలలకు కేటాయించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు రైతులందరూ ప్రభుత్వానికి గతంలో పన్నులు కూడా కట్టారని ఆ పన్నుల ఆధారంగా పేద రైతులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం గ్రామంలో గ్రామ సభ పెట్టి రైతుల అభిప్రాయం తీసుకోవాలని కానీ ప్రభుత్వం రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ మీ భూములు ప్రభుత్వం గోశాల కేటాయించిందని చెప్పడం సరైనది కాదన్నారు ఎన్కేపల్లి రైతులకు సిపిఎం పార్టీ ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు ప్రభుత్వం వెంటనే ఎన్కెపల్లి గ్రామ పేదలకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, మొయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మండల నాయకులు ప్రభుదాస్ ఎన్కెపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# పవన్ కోసం విజయ్ త్యాగం చేస్తాడా..?


పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మరియు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' సినిమాల రిలీజ్ డేట్ల చుట్టూ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్ నడుస్తోంది. 'హరిహర వీరమల్లు' సినిమా విడుదల వాయిదా పడుతుందనే పుకార్లు ఊపందుకున్న నేపథ్యంలో జూన్ 12న రావాల్సిన ఈ సినిమా మరో తేదీకి మారే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. మరోవైపు విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్‌డమ్' సినిమా జూలై 4న విడుదల కానుంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే 'హరిహర వీరమల్లు' సినిమా టీమ్ జూలై 4 తేదీని ఎంచుకుంటే.. విజయ్ దేవరకొండ ఆ డేట్‌ను త్యాగం చేసే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.'కింగ్‌డమ్' సినిమాని నిర్మిస్తున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు పవన్ కళ్యాణ్‌తో మంచి సంబంధాలు ఉన్నాయి. అలాగే ప్రముఖ దర్శకుడు, రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్‌కు పవన్ కళ్యాణ్‌తో దీర్ఘకాల స్నేహం, సహకారం ఉన్నాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో త్రివిక్రమ్‌కు కూడా సన్నిహిత సంబంధం ఉంది. ఈ క్రమంలో 'కింగ్‌డమ్' రిలీజ్ డేట్‌ను మార్చవచ్చు అని తెలుస్తుంది. ఒకవేళ 'హరిహర వీరమల్లు' కోసం జూలై 4 తేదీని విజయ్ దేవరకొండ టీమ్ వదులుకుంటే.. 'కింగ్‌డమ్' విడుదల జూలై రెండో లేదా మూడో వారానికి వెళ్లే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో విజయ్ దేవరకొండ పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమా కోసం జూలై 4 తేదీని త్యాగం చేస్తాడు అని తెలుస్తుంది. రెండు సినిమా బృందాల నుండి అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూడాల్సి ఉంటుంది.

# సందీప్ రెడ్డికి మణిరత్నం కౌంటర్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెను డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తన రాబోయే సినిమా 'స్పిరిట్' నుంచి తొలగించడం చిత్రపరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రెమ్యునరేషన్ మరియు వర్కింగ్ అవర్స్‌కు సంబంధించి దీపికా చేసిన డిమాండ్లే ఈ నిర్ణయానికి కారణమని సమాచారం. ఈ వివాదంపై కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు మణిరత్నం స్పందిస్తూ.. దీపికాకు బహిరంగంగా మద్దతు ప్రకటించారు. మణిరత్నం తన వ్యాఖ్యల్లో.. "చిత్రపరిశ్రమలో నటీనటులు ఎవరైనా సరే, 8 గంటలు మాత్రమే షూటింగ్‌లో పాల్గొంటామని డిమాండ్ చేయడంలో ఎలాంటి తప్పు లేదు. అలాంటి నిర్ణయం సరైనదని నేను భావిస్తున్నాను. పని గంటల విషయంలో ఇలా అడిగే నటీనటులు ఇంకా ఇండస్ట్రీలో ఉన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఒక దర్శకుడిగా చెబుతున్నా అలా అడగడంలో తప్పు లేదు. ఈ విషయాన్ని అందరూ అంగీకరించాల్సిన అవసరం ఉంది అని స్పష్టం చేశారు. మణిరత్నం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ వివాదం మొదలైన నేపథ్యంలో సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' కథను లీక్ చేసే ప్రయత్నం జరిగిందంటూ ఒక బాలీవుడ్ హీరోయిన్‌పై ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలు దీపికా పదుకొణెను ఉద్దేశించినవని అందరికి తెలిసిందే. దీనిపై దీపికా బృందం నుంచి ఇంకా అధికారిక స్పందన రాలేదు.

# బయర్స్ లేక 'వీరమల్లు' మూవీ వాయిదా..!!



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న సినిమా 'హరిహర వీరమల్లు' మరోసారి వాయిదా పడింది. ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామా జూన్ 12న రిలీజ్ కావాల్సి ఉండగా సినిమాని కొనడానికి బయర్స్ లేక వాయిదా పడింది అని ఇండస్ట్రీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. 2020లో దర్శకుడు క్రిష్ రచన, దర్శకత్వంలో మొదలైన 'హరిహర వీరమల్లు' ఇప్పటివరకు ఏడు సార్లు వాయిదా పడింది. అయితే మరోసారి ఈ సినిమా డిస్ట్రిబ్యూషన్ రైట్స్ కోసం బయర్స్ ఆశించిన స్థాయిలో ముందుకు రాకపోవడం కూడా ఒక పెద్ద అడ్డంకిగా మారిందట. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు థియేట్రికల్, డిజిటల్ రైట్స్ కోసం డిమాండ్ తక్కువగా ఉండటంతో నిర్మాత ఏ.ఎం. రత్నం రిలీజ్ ప్లాన్‌ను మార్చాల్సి వచ్చిందని టాక్. మరి ఈ వీరగాథ థియేటర్లలో ఎప్పుడు సందడి చేస్తుంది? వేచి చూద్దాం!.

## 'స్పిరిట్' కోసం తగ్గలేదు కానీ

# బన్నీ కోసం తగ్గిందే..!

'స్పిరిట్' మూవీ విషయంలో సందీప్ రెడ్డి వంగ, దీపిక పదుకొణె మధ్య నెలకొన్ని వివాదం దేశమంతా చర్చనీయాంశమైంది. రెమ్యూనరేషన్ విషయంలోనే తాను వెనక్కు తగ్గినట్లు దీపిక కూడా చెప్పింది. అయితే తాజాగా స్పిరిట్ కోసం తగ్గని దీపిక పదుకొణె.. అల్లూ అర్జున్, అట్లీ కాంబో మూవీ కోసం తగ్గిందని టాక్ వినిపిస్తోంది. ముందుగా స్పిరిట్ సినిమాలో దీపికను తీసుకోవాలని అనుకున్నాడు సందీప్ రెడ్డి వంగా. కానీ అమ్మడు పెట్టిన కండీషన్స్ ఆయనకు నచ్చలేదు. 20 కోట్ల పారితోషికం, రోజుకి ఇన్ని గంటలే షూటింగ్‌లో పాల్గొంటానని చెప్పిందట. దీంతో ఆమె ప్లేస్‌లో త్రిప్తి డిమ్రిని తీసుకున్నాడు. కానీ దీపిక వర్సెస్ సందీప్ వార్ మాత్రం గట్టిగానే నడిచింది. ముఖ్యంగా దీపిక కథ లీక్ చేసిందంటూ.. సందీప్ గట్టి కౌంటర్ ఇచ్చాడు. దీనిపై ఆమె కూడా తగ్గేదేలే అన్నట్టుగా వ్యవహరించింది. రెమ్యునరేషన్ విషయంలో దీపిక పదుకొనే ఎందుకు తగ్గిందనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. అందులోనూ బన్నీతో ఐదుగురు హీరోయిన్లు నటించనున్నారనే టాక్ ఉంది. అయినా కూడా ఈ సినిమాను దీపిక కావాలనే ఎంచుకున్నట్టుగా చెబుతున్నారు. దీనికి పలు కారణాలు ఉన్నాయట. అమ్మడు పెట్టిన కండీషన్స్‌కు మేకర్స్ ఓకె చెప్పడంతో పాటు తక్కువ డేట్స్ ఇచ్చి ఇచ్చారని అంటున్నారు. ఏదేమైనా దీపిక ఈ మధ్య ఏదో ఓ విధంగా హాట్ టాపిక్ అవుతూనే ఉంది.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330